بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

మసీహ్ మౌవూద్ (అ) సంచిక

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

వార పత్రిక
# బదర్
ఖాదియాన్

Weekly
BADAR Qadian
TELUGU

సంపుటి 7
సంచిక 10-11
వార్షిక చందా 575/- రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

POSTAL REG NO GDP-38/2020-2022 | 10-17 అమాన్ 1401 హి, శ | 6-13 షఅబాన్ 1443 హి, ఖ. | 10-17 మార్చి 2022 క్రి,శ.

## “నేను నీ ప్రచారాన్ని భూమండలపు అంచుల వరకు  చేరవేస్తాను”

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దైవవాణి


(తజ్కిరా పుట 260, ప్రచురణ డిసంబర్ 2006 ఖాదియాన్)

“మేము ఈ ప్రపంచంలో జమాఅత్ పేరు వినబడకుండా చేస్తామని మన వ్యతిరేకులు ప్రగల్బాలు పలుకుతుంటారు. కాని అల్లాహ్ తాలాను ఇంతగా ప్రేమించే, అభిమానించే వారిని ఎవరు తుదముట్టించగలరు?......... వ్యతిరేకులు ఎంతగానైన  ప్రయత్నించుకోవచ్చును. అల్లాహ్ తాలా తన ధర్మమును ఈ భూమండలంపై వ్యాపింపజేయుటకే ఈ జమాఅత్‌ను స్థాపించాడు. అందుకే దీనిని ఎల్లవేళల అల్లాహ్ తాలాయే కాపాడుతుంటాడు.  ఆపై సహాయంను కూడ అందిస్తుంటాడు. ఒక తరం తరువాత మరొక తరం వారి మనస్సులో ఈ జమాఅత్ ప్రేమాభిమనాలను, లక్ష్యయాలను నెరవేర్చాలనే ఉత్సాహాన్ని నింపుతూ పోతుంటాడు.”

(సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి వ్యాఖ్యానము. జుమా ప్రసంగం 8 జనవరి 2021)







హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దివి: 15 జనవరి 2021న ఎం.టి.ఏ ఘానా యొక్క నూతన చానెల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.





హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దివి:2 ఏప్రిల్ 2021న చైనా భాషలో అహ్మదియ్య జమాఅత్ నూతన వైబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.





హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దివి: 9 ఏప్రిల్ 2021న ఖుర్‌ఆన్ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.




దివి: 2 జులై 2021 న హుజూర్ అన్వర్ అహ్మది పీడియా వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం.



దివి: 27 జూన్ 2021న హుజూర్ అన్వర్ ఎం.టి.ఏ ఇంటర్నేషనల్ ద్వారా ఆన్‌లైన్ కాన్ఫెరెన్స్‌ను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తున్న దృశ్యం.






సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జల్సా సాలానా ఖాదియాన్ 2021 సందర్భమును పురస్కరించుకొని లండన్ నుండి చేపట్టిన జల్సా ముగింపు ప్రసంగం మరియు దుఆల దృశ్యాలు.














24,25,26 డిసంబర్ 2021 తేదిలో నిర్వహించబడిన జల్సా సాలానా ఖాదియాన్ యొక్క కొన్ని దృశ్యాలు.

## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 01 |
| పవిత్ర ఖుర్ఆన్ | 02 |
| హదీస్ | 02 |
| ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 03 |
| దుఆల ఆమోదము రూపములో దైవ ఉనికి నిదర్శనములు. | 04 |
| హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనం: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి | 08 |
| "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర. పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారి (అ) కి ఉన్నటువంటి అభిమానం మరియు పవిత్ర ఖుర్ఆన్‌కు అందించిన సేవ" . | 13 |


### హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమాన సవాలు:

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఒక ఘనత గల బహుమాన సవాలును వారి రచన అయినా " నుజూలే మసీహ్" రూహాని ఖజాయిన్ సంపుటి 18 నుండి ప్రవేశ పెట్టడం జరుగుతుంది. మేము ముందుగా తెల్పినట్లుగా 70 రోజుల వ్యవధిలోనే సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏజాజుల్ మసీహ్ అనే పేరుతో ఎంతో స్పష్టమైన సరళమైన అనర్గళమైన అరబి భాషలో ఫాతిహా అధ్యాయము యొక్క విశ్లేషణను ప్రచురించారు. కాని పీర్ మెహెర్ అలీ షా గోల్డవియా మాత్రం ఎలాంటి విశ్లేషణను ప్రచురించలేక పోయారు. కాని 18 నెలల తరువాత అతడు సైఫ్ చిస్తియాయి పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పంపించారు. ఆ పుస్తకం ఉర్దూ భాషలోనే ఉన్నది. ఆ పుస్తకంలో విశ్లేషణకు చెందిన ఏ ఆనావాళ్ళు కూడ లేవు. కేవలం నిర్లజ్జ ఆరోపణలు మాత్రమే ఉన్నాయి. ఈ అంశంను గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇచ్చిన సమాధానాలను, వైభవమైన ఉపదేశాలు మరియు బహుమాన సవాలును ఇక్కడ ప్రస్తావించుతున్నాము.

**తఫ్సీరులో తప్పులు నిరూపించినచో ప్రతి తప్పుకు 5 రూపాయల చొప్పున బహుమానం ఇవ్వబడును.**

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: మేము ఎన్నో సార్లు ఈ ప్రకటనను చేశాము. నాకు భిన్నముగా మీరు ఏదైన అరబి సంచికను వ్రాసి దానిని అరబి పాండిత్యం తెలిసిన ఒక వ్యక్తిని న్యాయమూర్తిగా నిర్ణయించి అతనికి దానిని ఇచ్చినచో ఒకవేళ అతడు మీ సంచిక ఎంతో స్పష్టముగా, అనర్గళముగా, సులువుగా ఉన్నదని నిరూపించినచో నేను చేసిన వాగ్దానాలన్నియు అసత్యాలని తేలిపోతాయి. కావున నేను నేడు కూడ అంగీకరించు విషయమేమనగా, నేను వ్రాసిన తఫ్సీరుకు పోటిగా మీరు వ్రాసిన తఫ్సీరుయే అక్షర రూపంలో, భావ రూపంలో ఉన్నతమైనదని నిరూపించబడినచో, అట్టి సమయంలో మీరు నా తఫ్సీరులోని తప్పులను నిరూపించినచో ప్రతి తప్పుకు నేను 5 రూపాయలను బహుమానంగా చెల్లిస్తాను. నిర్లజ్జ ఆరోపణలు చేయడానికి ముందు గుర్తుంచుకోవలసిన నిబంధన ఏమిటనగా, మీ అరబి తఫ్సీర్ ద్వారా మీరు అరబి పాండితులని నిరూపించుకోవాలి. ఎందుకనగా ఏ వృత్తిలోనైతే ఇతరులకు ప్రావీణ్యత ఉండదో ఆ వ్యక్తి ఆ వృత్తిని గూర్చి తప్పుఒప్పులను గూర్చి మాట్లాడినచో అవి ఆమోదయోగ్యం కావు. భవన నిర్మాణ కార్మికుడి లోపాలను అదే వృత్తి గల మరొక కార్మికుడు చూపవచ్చును. ఒక కంసలి లోపాలను మరొక కంసలి చూపవచ్చును. అంతేగాని ఒక భవన నిర్మాణ కార్మికుడిని గూర్చి ఒక కుమ్మరికి మాట్లాడే హక్కు ఉండదు.

(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 440)

**అరబిలో ఒక పేజి కూడ వ్రాయలేని వ్యక్తికి అరబి రచనలోని తప్పులను చూపించే హక్కు ఉందునా?.**

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పీర్ గారిని గూర్చి ఇలా తెలిపారు: నీ స్వీయ నైపుణ్యం ఎంత గొప్పదనగా నీవు చివరికి అరబి భాషలో ఒక పేజి కూడ వ్రాయలేవు. పైగా సైఫే చిస్తియానిలో ఇతరుల వాక్యములను పొందుపర్చి తమ వాక్యములగా పేర్కొన్నావు. ఇంతటి నీ నైపుణ్యంపై నీకు ఎందుకు సిగ్గు వేయడం లేదు. ఓ మంచిగా కనిపించే వ్యక్తి! ముందుగా నీవు అరబి పండితుడవు అని నిరూపించుకో. ఆ తరువాత నా రచనలోని తప్పులను బయటికి తీయుము. ప్రతి తప్పుకు 5 రూపాయలను బహుమానంగా పొందుము. అంతేగాకా నీవు నాకు పోటిగా అరబి సంచికను వ్రాసి, నా రచనలోని మహత్యం నిజం కాదని నిరూపించుము. విచారకరమైన విషయ మేమనగా 10 సంవత్సరాల కాలం గడిచిపోయింది. ఎవ్వరు కూడ మంచి మార్గం ద్వారా నాతో పోటి పడలేదు. ఏదైన తప్పులను లోటుపాట్లను చూపినచో అది కేవలం మీ ఫలాన పదంలో ఫలాన అక్షర దోషం ఉన్నది. ఫలాన వాక్యము ఫలాన పుస్తకానికి చెందినదని అర్థమవుచున్నది అని మాత్రమే చెప్పుకొచ్చారు. అంతేగాని ఎదుటి వ్యక్తికి పాండిత్యపరుడని నిరూపించనంత వరకు అతని ఆరోపణలను ఏ విధముగా స్వీకరించగలము. అతడే పొరపాటు పడి ఉండవచ్చును కదా!. వ్రాయడం రాని వ్యక్తి ఫలాన వాక్యములు ఫలాన పుస్తకం నుండి దొంగిలించబడినవి అని ఎలా చెప్పగలడు?. ఒకవేళ దొంగతనం చేసినచో, అతడు దానిని నిరూపించుటకు ఎందుకు ముందుకు రావడం లేదు. అతడు గుంటనక్క వలే ఎందుకు పరుగులు తీస్తున్నాడు. ఓ మూర్ఖుడా! ముందుగా నీవు అరబి భాషలో ఏదైన తఫ్సీర్‌ను వ్రాసి నీ అరబి పాండిత్యాన్ని నిరూపించుకో. అప్పుడే నీ ఆరోపణలు కూడ ఆలోచించదగినవి అవును. అలా కాకుండా నీవు అరబి పాండితుడవు అని నిరూపించుకోకుండానే నాపై తప్పులను చూపుచున్నచో, నేను వాక్యాలను దొంగిలించానని ఆరోపణలు చేస్తున్నచో, అరబి వ్యాకరణపు లోపాలను చూపుచున్నచో దానికి నీవు పేడ తింటున్నావనే అర్థం. ఓ అజ్ఞానుడా! ఓ సిగ్గులేనివాడా! ముందుగా ఏదేని అధ్యాయమునకు తఫ్సీర్‌ను వ్రాసి ప్రచురింప జేయుము. అప్పుడే నీకు నా రచనలోని తప్పిదాలను బయటికి తీసే అధికారం, నా వాక్యములు ఇతర పుస్తకాల నుండి దొంగిలించ బడ్డాయి అనుటకు అర్హత ఉండును. ఒక వ్యక్తి వేలాదిగా స్పష్టమైన అరబి పదాలను వ్రాసిననచో, అది కూడ ఆషామాషిగా కాకుండా విజ్ఞతతోకూడిన వాస్తవాలను వ్యక్తపర్చినచో కేవలం వాటిని తిరస్కరించడమే వాటి సమాధానమా?. లేకా రచనకు బదులుగా రచనను ప్రచురించడం సమాధానమా?. ఇష్టం వచ్చినట్లు మాట్లాడం గెలుపు అవుతుందా?. ఇలాంటి చేష్టల ద్వారా ఏ నైపుణ్యం బహిర్గతమవుతుంది. ఈ పుస్తకం సరైనది కాదు, ఇందులోని వాక్యములు ఫలాన పుస్తకం నుండి దొంగిలించబడ్డాయి అనే నోటితో పేర్కొనడం ఎంత వరకు సమంజసం. వాటి ద్వారా నీ ప్రావీణ్యత ఏవిధముగా బహిర్గతమవుతుంది. ఒకవేళ ప్రావీణ్యత నిరూపించబడనిచో నీవు చేసే ఆరోపణలను ఎందుకు సరైనవిగా భావించాలి?. తమ ప్రావీణ్యతలో నుండి కొంత భాగాన్ని ఉదాహరణ చూపించిన మహాత్ములను, గొప్పవారిని అపనిందలకు గురి చేయు వారి కంటే పిచ్చివాళ్ళు, అజ్ఞానులు మరోకరు ఉండరు. (నుజూలే మసీహ్ , రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 441)

## (పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు)

يُسَبِّحُ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ الْمَلِكِ الْقُدُّوْسِ الْعَزِيْزِ الْحَكِيْمِ○ هُوَالَّذِيْ بَعَثَ فِي الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۗ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ○ وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ؕ وَهُوَالْعَزِيْزُ الْحَكِيْمُ○ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ○ (سورة جمعہ: ۲ تا ۵)

**అనువాదం:-** భూమ్యాకాశములలో నున్నదంతయు అల్లాహ్‌నే సుత్తించును. అతడు రాజు, పరిశుద్ధుడు. శక్తిమంతుడు. వివేకవంతుడు. ం నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినిపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథము, వివేకపు బోధనలను బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో పడి ఉన్నారు. ం వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తి మంతుడు, వివేక వంతుడు. ం ఇది అల్లాహ్ అనుగ్రహము. దానిని అతడు కోరిన వానికి ప్రసాదించును. అల్లాహ్ చాలా గొప్ప అనుగ్రహము గలవాడు. (జుమా:2-5)

జుమా అధ్యాయమునకు చెందిన ఈ సూక్తులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి రెండు అవతరణలను గూర్చిన ప్రస్తావన గలదు. హుజూర్ (స) మొదటి అవతరణ అరబ్ ప్రాంతానికి చెందిన నిరక్షరాస్యులలో జరిగింది. కాగా రెండవ అవతరణ మాత్రం ఈ సూక్తి وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ؕ وَهُوَالْعَزِيْزُ الْحَكِيْمُ○ ని అనుసరించి చివరి కాలంలో జరుగును. కావున ఈ సూక్తి అవతరించినప్పుడు అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హుజూర్ (స) రెండవ సారి అవతరించునట్టి ఈ చివరి కాలపు వర్గీయులు ఎవరు? అని అడుగారు. ఆ సమయంలో ఆ సమావేశంలో కూర్చొని ఉన్నటు వంటి హజ్రత్ సల్మాన్ ఫార్సి రజియల్లాహ్ అన్‌హ్ భుజంపై చేయి వేసి ఇలా సమాధానం ఇచ్చారు. لَوْكَانَ الْاِيْمَانُ مُعَلَّقًا بِالثُّرَيَّا لَنَالَهٗ رَجُلٌ اَوْ رِجَالٌ مِنْ هٰؤُلَآءِ అనగా ఒకవేళ విశ్వాసం కృతికా నక్షత్రము వరకు చేరుకున్నా కూడ ఫార్సి వంశానికి చెందిన ఒక వ్యక్తి లేదా కొందరు వ్యక్తులు అట్టి విశ్వాసాన్ని మరల ప్రపంచంలో స్థిరపర్చేదరు.

ఈ సూక్తులలో చివరి కాలంలో అవతరించునట్టి ఒక ఫార్సి వంశీయుడి అవతరణను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ అవతరణగా పేర్కొనడం జరిగింది. అనగా రావలసిన వాగ్దాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ ప్రతిచాయగా అవతరించెదరు.

۞ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۖ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْۢ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ○

**అనువాదం:** మీలో విశ్వాసము నవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానిని తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. **(అన్నూర్: 56)**

ఈ సూక్తిని గూర్చి హజ్రత్ అలీ బిన్ హసన్ రజి ఇలా తెలిపారు: నజలత్ ఫిల్ మెహ్‌దియ్యి అనే ఈ పదాల ద్వారా ఇమాం మహ్దీ అవతరణను గూర్చి తెలుపడం జరిగింది. అదే విధముగా అబూ అబ్దుల్లాహ్ ఈ విధముగా తెలిపారు: నజలత్ ఫిల్ మెహ్‌దియ్యి అనగా మహ్దీ మరియు అతని సమాజం అని అర్థం.

(బహారుల్ అన్వార్, సంపుటి 13, పుట 13).

## (హదీస్ వెలుగులు)

### ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అవతరణ

۞ يُوْشِكُ مَنْ عَاشَ مِنْكُمْ اَنْ يَّلْقٰى عِيْسَى بْنَ مَرْيَمَ اِمَامًا مَهْدِيًّا حَكَمًا عَدْلًا يَكْسِرُ الصَّلِيْبَ وَيَقْتُلُ الْخِنْزِيْرَ (مسند احمد، جلد 2، صفحہ 156)

**అనువాదం:-** మీలో సజీవంగా ఉన్నవారు (ఇన్షా అల్లాహ్ తాలా) ఈసా ఇబ్నే మరియం కాలంను పొందెదరు. వారే ఇమాం మహ్దీ, న్యాయాధికారి, న్యాయనిర్ణేత. సిలువను పగల గొట్టును, పందులను సంహరించును. **(మస్నద్ అహ్మద్, సంపుటి 2, పుట 156)**

۞ عَنْ اَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ : كَيْفَ اَنْتُمْ اِذَا نَزَلَ ابْنُ مَرْيَمَ فِيْكُمْ وَاِمَامُكُمْ مِنْكُمْ وَفِيْ رِوَايَةٍ فَاَمَّكُمْ مِنْكُمْ

**అనువాదం:** హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. మీలో ఇబ్నే మరియం (మసీహ్‌ను పోలినవారు) అవతరించు సమయంలో మీ స్థితి ఎంత దయనీయముగా నుండునో!. అతడు మీ వాడై యుండి, మీ నాయకుడగును. మరొక కథనములో ఈ విధముగా గలదు. అతడు మీకు చెందినవాడై నందునే మీ నాయకత్వ బాధ్యతలను నిర్వహించును. **(బుఖారి కితాబుల్ అన్బియా, బాబ్ నూజూలే ఇసా ఇబ్నే మరియం) హదీఖతుస్సలహీన్ పుట 898).**

### ప్రవక్తుత్వ మార్గంలో నడుచుకొను ఖిలాఫత్ స్థాపనను గూర్చిన శుభవార్త.

۞ عَنْ حُذَيْفَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ : تَكُوْنُ النُّبُوَّةُ فِيْكُمْ مَا شَآءَ اللّٰهُ اَنْ تَكُوْنَ ثُمَّ يَرْفَعُهَا اللّٰهُ تَعَالٰى ثُمَّ تَكُوْنُ خِلَافَةٌ عَلٰى مِنْهَاجِ النُّبُوَّةِ مَا شَآءَ اللّٰهُ اَنْ تَكُوْنَ ثُمَّ يَرْفَعُهَا اللّٰهُ تَعَالٰى ثُمَّ تَكُوْنُ مُلْكًا عَاضًّا فَتَكُوْنُ مَا شَآءَ اللّٰهُ اَنْ تَكُوْنَ ثُمَّ يَرْفَعُهَا اللّٰهُ تَعَالٰى ثُمَّ تَكُوْنُ مُلْكًا جَبْرِيَّةً فَيَكُوْنُ مَا شَآءَ اللّٰهُ اَنْ يَكُوْنَ ثُمَّ يَرْفَعُهَا اللّٰهُ تَعَالٰى ثُمَّ تَكُوْنُ خِلَافَةٌ عَلٰى مِنْهَاجِ النُّبُوَّةِ ثُمَّ سَكَتَ (مسند احمد، جلد 4، صفحہ 273، مشکوۃ باب الانذار والتحذیر، حدیقۃ الصالحین، صفحہ 928)

**అనువాదం:-** హజ్రత్ హుజైఫా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. అల్లాహ్ కోరుకున్నంత కాలం మీలో ప్రవక్తృత్వం ఉండును, ఆ తరువాత అది అంతమగును, అందుకు ప్రతీకగా ప్రవక్తృత్వ విధానంలో కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ఆవిర్భవించును, అల్లాహ్ కోరిక మేరకు ఈ అనుగ్రహము కూడ అంతమగును, మరల అతని కోరిక మేరకు బాధలు కల్గించు రాజరికములు ఏర్పడును. (వీటి వలన ప్రజలు మనోవేదన చెందుదురు, ఇబ్బందిగా భావించెదరు) అతని కోరిక మేరకు ఇది అంతమొంది, ఆ తరువాత ఇంతకన్న ఎక్కువగా దౌర్జన్యములు చేయు పరిపాలకులు వచ్చెదరు, చివరికి దేవుని కరుణా ఉప్పొంగును, ఫలితముగా ఆ దుష్ట దౌర్జన్య కాలములు అంతమగును. మరల ప్రవక్తృత్వ విధానంలో కొనసాగు ఖిలాఫత్ వ్యవస్థ ఆవిర్భవించును. ఈ విషయము వరకు తెల్పి హుజూర్ (స) మౌనం వహించిరి. **(మస్నద్ అహ్మద్ సంపుటి 4, పుట 273, మిష్కాత్ బాబ్ అల్ ఇన్జార్ వత్తహ్‌జీర్ హదీఖతుస్సాలహీన్ పుట 928).**

### మసీహ్ మౌవూద్ కాలంను పొందినచో వారికి నా సలాంలు తెల్పుము.

● اَلَا اِنَّ عِيْسَى بْنَ مَرْيَمَ لَيْسَ بَيْنِيْ وَبَيْنَهٗ نَبِيٌّ وَلَا رَسُوْلٌ، اَلَا اِنَّهٗ خَلِيْفَتِيْ فِيْ اُمَّتِيْ مِنْ بَعْدِيْ، اَلَا اِنَّهٗ يَقْتُلُ الدَّجَّالَ وَيَكْسِرُ الصَّلِيْبَ وَيَضَعُ الْجِزْيَةَ، وَتَضَعُ الْحَرْبُ اَوْزَارَهَا اَلَا مَنْ اَدْرَكَهٗ فَلْيَقْرَأْ عَلَيْهِ السَّلَامَ۔ (طبرانی الاوسط والصغیر)

**అనువాదం:-**జాగ్రత్తా! ఈసా ఇబ్నే మరియం (మసీహ్ మౌవూద్) నా మధ్యలో ఏ ప్రవక్త గాని, సందేశహరుడు గాని లేడు. శ్రద్ధగా ఆలకించుడు!. నా తరువాత అతడునా సమాజానికి అతడు ఉత్తరాధికారి అగును. వారు తప్పకుండా దజ్జాల్‌ను అంతమొందించెదరు. సిలువలను ముక్కలు ముక్కలు చేయును. పన్నులను రద్దు చేయబడును. ఆ కాలంలో ధార్మిక యుద్ధాలు అంతమగును. వారిని చూచు భాగ్యం ఎవరికి దక్కినను వారు తప్పకుండా వారికి నా సలాంలు తెలుపవలెను.

## హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశములు:

మన అల్లాహ్‌యే మన స్వర్గము . మన సర్వానందములు మన అల్లాహ్ యందే గలవు. ఎందుకనగా వేమతనిని తిలకించితిమి. అందములన్నియు అతనిలో పొందితిమి. ఈ సంపత్తిని ప్రాణాలర్పించైన కొనుగోలు చేయవచ్చును. సర్వస్వము ధారపోసైన ఈ ముత్యమును కొనవచ్చును. ఓ దురదృష్టవంతులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము, ఇదియే మీ దాహము తీర్చును. ఇది జీవనమిచ్చు చెలిమ, ఇదియే మిమ్మ రక్షించును. నేనేమి చేయవలయును?, ఈ శుభవార్తను ప్రజల హృదయాలలో నాటుటకు నేను ఏ విధానమును ఎంచుకోవలెను?. ఇతడే మీ అల్లాహ్! అని ప్రజలు ఆలకించుటకు, తెలుసుకొనుటకు నేను ఏ విధముగా చాటింపవలెను?. ప్రజలు ఆసక్తితో వినుటకు నేను వారి చెవులకు ఏ విధమైన చికిత్స చేయవలెను?. ఒకవేళ మీరు అల్లాహ్‌కు అంకితమైనచో నిశ్చయముగా అల్లాహ్ కూడ మీవాడగునని భావించుము.........అల్లాహ్ ఒక ప్రియమైన నిధి. అడుగడున మీకతడు సహాయపడును. అతడు లేనిది మీరు లేరు. (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 26-27, ప్రచురణ రబ్వా)

"సజీవమైన, సర్వస్థితికి కారణుడైన మన దేవుడు మానవుని వలె మాట్లాడుతాడు. మనము ఒక విషయము అడిగి, దుఆ చేసినప్పుడు అతడు శక్తివంతమైన మాటలతో సమాధానము ఇస్తాడు. ఈ పరంపర వెయ్యి సార్లు కొనసాగినను అతడు జవాబు ఇవ్వడానికి వెనుకడుగు వేయడు. అతడు తన వాక్యములో చిత్ర విచిత్ర విషయములను వెల్లడిస్తాడు. మహిమాన్వితమైన శక్తుల దృశ్యములను ప్రదర్శిస్తాడు. తుదకు దేవుడు అనదగు ఉనికి తానే అని నమ్మకము కలిగిస్తాడు. దుఆలను ఆమోదిస్తాడు. ఆమోదించిన విషయాన్ని కూడ తెలియపర్చుతాడు. పెద్ద పెద్ద సమస్యలను తీర్చుతాడు. మృతుల వలే పడి ఉన్న రోగులను కూడ అత్యధిక దుఆలతో సజీవుల వలే స్వస్థత పర్చుతాడు. పైగా ఈ విషయాలన్నింటిని తన వాక్యముల ద్వారా సమయానికి ముందే తెల్పుతుంటాడు. దేవుడు అంటే అతడే. మన దేవుడు భవిష్యవాణులతో నిండిన తన వాక్యముల ద్వారా తానే ఈ భూమ్యాకాశములకు దేవుడు అని నిరూపించుకుంటాడు. అట్టి దేవుడే నన్ను ఉద్దేశించి ఈ విధముగా అన్నాడు: నేను నిన్ను తావూన్ మహమ్మారి నుండి కాపాడుతాను. ఇలాంటి దైవవాణిని ప్రచురించిన నాలాంటి మరొక వ్యక్తి ఈ భూమండలంపై ఎవరైన ఉన్నారా?. తన ఇంటి నాలుగు గోడల మధ్య ఉండే తన కోసం, తన భార్య పిల్లల కోసం, ఇతర సత్కార్యములను ఆచరించు వారి కోసం దేవుడు తానుగా బాధ్యత తీసుకున్నట్లుగా బహిర్గతం చేశాడా?."

(నసీమె దావత్, పుట 82 రూహాని ఖజాయిన్ సంపుటి 19,)

నేను ఎల్లప్పుడు ఆశ్చర్యదృష్టితో చూస్తూంటాను, ఈ అరబ్బి ప్రవక్త, వీరి నామము ముహమ్మద్ (స.అస).(వారిపై వేల వేల దురూద్‌లు, శుభములు) ఎంతటి ప్రతిభావంతుడైన ప్రవక్త. వారిలో గల ప్రతిభపు చివరి స్థాయి అంతు చిక్కడంలేదు. మరియు వారి సామర్థ్యముల ప్రభావంను అంచన వేయడం ఏ మానవునికి సాధ్యము కాదు. విచారకరము! వారి ప్రతిష్ఠతను గుర్తించవలసిన విధముగా గుర్తించలేకపోయిరి. ప్రపంచములో కనుమరుగైన దైవారాధనను కేవలం ఆ శూరుడొక్కడే మరల ప్రపంచమునకు తెచ్చి దానిని స్థాపించెను. వారు దేవునిని అనంతస్థాయి వరకు పూజించెను. మరియు మానవ శ్రేయస్సు కొరకు అశేషంగా తమ ప్రాణాలను అడ్డుగా వేసిరి. అందుకే వారి హృదయ ఆంతర్యమును తెలుసుకున్న అల్లాహ్ తాలా ప్రవక్తలందరిపైన, పూర్వీకులందరిపైన, చివరులందరిపైన వారికే అధిక ప్రాధాన్యత నిచ్చెను. అంతేగాకా వారి ఆశయాలన్నింటిని వారి జీవితంలోనే పూర్తిగావించెను. అనుగ్రహాములన్నింటికి వారు ఒక్కరే మూలాధారము, వారి ఘనతను స్వీకరించకుండానే ఏవరైన ఏదైన ఘనతను గూర్చి వాగ్దానం చేసినచో అట్టి వ్యక్తి మానవుడు కాకుండ షైతాన్ సంతానమగును. ఎందుకనగా అన్ని రకాల ఘనతలు వారికి మాత్రమే ప్రత్యేకించబడినాయి. మరియు అన్ని రకాల వివేకముల సంపధంతయు వారికే సమర్పించ బడినది. వారి నుండి ఆ సంపధను పొందనివారు సదా దురదృష్ఠవంతులు, వారి ఎదుట మనము ఎంతటి వారము, వారి స్థాయి ముందు మన స్థాయి ఎంతటిది. ఆ ప్రవక్త నుండే మనము స్వచ్ఛమైన దైవారాధనను పొందినామని ఒకవేళ అంగీకరించనిచో మనము ఆ అదృష్ఠమును తిరస్కరించినవారము అగుదుము. అంతర్యామి అయిన పరమాత్ముని ఆనవాళ్ళను కూడ మనము ఈ సందేశహరుని ద్వారానే, వారి తెజస్సు ద్వారానే తెలుసుకొంటిమి. మరియు దేవుని సంభాషణలను, సత్యస్వప్నాలను వేటిద్వార మనకు అతని రూపం కనిపించునో వాటిని కూడ మనము ఈ పూజ్యునీయులైన ప్రవక్త ద్వారనే పొందినాము. ఆ విశిష్ఠమార్గదర్శకుడి వెలుగులు సూర్యకిరణాల వలే మనపై విరజిమ్మును. ఆ వెలుగులకు భిన్నముగా నిలిచి ఉన్నంత వరకు మనము కూడ ప్రకాశించగలము.

(హఖీ ఖతుల్ వహి, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 118)

ఈ భూమండలంపై జీవించు ఓ ప్రజలారా! తూర్పు మరియు పశ్చిమ దేశాలలో నివసించున్న ప్రాణులరా! పూర్తి శక్తి సామార్థ్యలతో నేను మిమ్ములను ఇటువైపు ఆహ్వానించుతున్నాను. నేడు భూమండలంపై స్వచ్ఛమైన ధర్మము కేవలం ఇస్లాం ఒక్కటే. మరియు శక్తివంతుడైనా దేవుడు కూడ కేవలం ఖుర్ఆన్ తెల్పిన వాడే. శాశ్వత ఆధ్యాత్మిక జీవనం గల ప్రవక్త, వైభవోపేతమైన, పవిత్రమైన సింహాసనంపై అధిష్టించే ప్రవక్త కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు మాత్రమే. వారి ఆధ్యాత్మిక జీవితమునకు, వారి పావనమైన ప్రతాపంనకు మనకు లభించిన ఆధారమేమనగా, వారి అనుసరించడం వలన, వారిని అభిమానించడం వలన, మనము దైవదూతలు మరియు దేవుని సంభాషణలతో కూడిన దైవ చిహ్నముల బహుమానంను పొందగల్గుచున్నాము.

( తర్యాకు ఖులూబ్, రూహాని ఖజాయిన్ 15, పుట 11)

ఎవడేని పవిత్ర ఖుర్ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొనువాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. ఖుర్ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 30, ప్రచురణ రబ్వా)

## దుఆల ఆమోదము రూపములో దైవ ఉనికి నిదర్శనములు.

ముహమ్మద్ కరీమొద్దీన్ షాహిద్, అధ్యక్షులు సదర్ అంజుమన్ అహ్మదియ్యా ఖాదియాన్.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు:

وَاِذَا سَاَلَكَ عِبَادِیۡ عَنِّیۡ فَاِنِّیۡ قَرِیۡبٌ ؕ اُجِیۡبُ دَعۡوَةَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلۡیَسۡتَجِیۡبُوۡا لِیۡ وَلۡیُؤۡمِنُوۡا بِیۡ لَعَلَّهُمۡ یَرۡشُدُوۡنَ (البقرة:187)

అనువాదము: నా గూర్చి నా దాసులు నిన్ను అడిగినప్పుడు (నీవిట్లనము) "నేను మీ సమీపము నందే ఉన్నాను. నేను ఆరాధకుని ప్రార్ధనను స్వీకరింతును. (ప్రార్థనలు చేయు) వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసము వుంచవలయును. (అల్ బఖరహ్:187)

గౌరవనీయులైన సభాధ్యక్షులు, మరియు గౌ॥ సభికులారా!. నా ఉపన్యాస శీర్షిక "దుఆల ఆమోదము రూపములో దైవ ఉనికి నిదర్శనములు." ఆరంభములో నేను అల్ బఖరహ్ అధ్యాయములోని సూక్తిని చదివి దాని అనువాదమును వినిపించినాను. ఇందులో అల్లాహ్ తఆలా హ౼జ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను సంబోధిస్తు ఇట్లనెను. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నా దాసులు నా గురించి, నా ఉనికి గురించి అల్లాహ్ తఆలా ఉనికికి నిదర్శనమేది అని నిన్ను ప్రశ్నించినప్పుడు వారికి నీవు ఇట్లు సమాధానమివ్వుము. నేను వారికి సమీపములోనే ఉన్నాను. దాని గుర్తింపు ఏమనగా అతడు నన్ను పిలిచినప్పుడు అతని దుఆను (ప్రార్థనను) ఆమోదించి అతనికి సమాధానమిస్తాను. నేను వున్నానని తెలుపుటకు ఇదొక సాక్ష్యము. నా ఉనికి ఏదో భ్రమ కాదు. నేను వాస్తవానికి ఉన్నాను. నేనే ఈ సృష్టికి సృష్టికర్తను, యజమానిని. ఈ ప్రపంచమును మొత్తం నేనే నడుపుతున్నాను. ఒక రకంగా అల్లాహ్ తఆలా ఇందులో దేవుడు నామమాత్రముగానే చక్రవర్తి కాడు లేదా తాను నియమించిన చట్టములకు లోబడి వుండు దాసుడు కాదనే విషయమును వ్యక్తపరచెను. అతడు తన చట్టములో మార్పులు చేయవచ్చును. నిస్సందేహంగా అతడు తన పద్ధతి, వాగ్దానమునకు విరుద్ధంగా ఎలాంటి పని చేయడు. కాని అతడు సజీవమైన, సర్వశక్తిమంతుడైన దేవుడు. అతడు తన దాసుల దుఆలను వినగలడు, వాటికి ఖచ్చితమైన ఫలితములను వెలువడించగలడు.

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులు అలైహిస్సలాం ఎంతో చక్కగా ఇలా తెలిపారు.

నిన్ను ప్రపంచములో ఎవడు పిలిచినా
అతడు నిరాశకు గురి కాలేదు
అతనికి ఎంతో అసరాగా నీవే వున్నావు
అతనికి అత్యంత ప్రియమైన వాడవు నీవే
నేను నీ శుభములను ప్రకటించువాడనైతిని
నా శత్రువులను అవమానపరచిన వాడెంతో పవిత్రుడు

ఇస్లాం దుఆ విషయమును వివరణాత్మకము, విపులముతో ప్రత్యేకంగా మాత్రమే వివరించి సూచించడమే కాక ముస్లిములకు దుఆల ఆచరణాత్మక పాఠము ఇచ్చుటకు, దుఆల అలవాటు వేయుటకు మానవుని ప్రతి కదలికకు ఏదో ఒక దుఆను నిర్ణయించెను. తద్వారా అతని ఏ ఘడియ దైవ స్మరణ చేయకుండా వుండుటకు వీలు లేదు. మనకు ఒక సజీవ, సర్వశక్తిమంతుడైన దేవుడు వున్నాడు, అతడు మన దుఆలను వింటాడు, దానికి సానుకూల, మంచి ఫలితములను వెల్లడిస్తానే విషయము అతనికి ఈ అలవాటు ఎల్లప్పుడు గుర్తు చేయించును.

ఈ యుగాంతపు కాలపు ఇమామ్ సయ్యద్నా హ౼జ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"దుఆ ఒక వృథా, పనికిమాలిన విషయమని బుద్ధిహీనుడు భావిస్తాడు. ఒక్క దుఆతో మాత్రమే వైభవోపేతుడైన దేవుడు అన్వేషకుల కొరకు ప్రత్యక్షమగుతాడు, నేను సర్వశక్తిమంతుడనని వారి హృదయములపై సువార్తవాణి పంపునని అతనికి తెలియదు. ఈ జీవితములో ఆధ్యాత్మిక కాంతిని కాంక్షించే వారి కొరకు దుఆ ద్వారా మాత్రమే దైవ ఉనికి పట్ల నమ్మకము ప్రసాదించునని, సకల అనుమానములు, సందేహములను నివృత్తి చేయునని నమ్మకము పొందుటకు ఆకలితో, దాహముతో వున్న వ్యక్తి గుర్తుంచు కోవలెను."

(అయ్యాముస్సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, :పుట 239)

ఇంకా ఇట్లనిరి.

"ఆపదలలోనే దుఆల చిత్ర విచిత్ర విశిష్టతలు, ప్రత్యేకతలు బహిర్గతమైతాయి. నిజమైన విషయమేమనగా మన దేవుడు దుఆలతోనే గుర్తింప బడుతాడు."

(మల్ఫూజాత్ సంపుటి 2 పుట 147, ప్రచురణ ఖాదియాన్ 2003)

ఇంకా మరో చోట వారిట్లు తెలిపిరి.

"పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఒక చోట తన గుర్తింపునకు ఒక లక్షణము ఇట్లు విధించెను. అనగా ఇబ్బందులలో చిక్కుకున్న వారి దుఆను విను దేవుడే మీ దేవుడు. అతడిట్లు తెలిపెను. అమ్మన్ యుజీబుల్ ముజ్‌తర్ర జా ద ఆఅ అనగా అల్లాహ్ తఆలా దుఆ ఆమోదమును తన ఉనికికి గుర్తింపుగా నిర్ణయించినప్పుడు దుఆల వలన అవసరములు తీరునని ఎలాంటి గట్టి ఫలితము వెలువడదని, కేవలం ఇదొక ఆచారము, ఇందులో ఎలాంటి ఆధ్యాత్మిక లేదని ఒక వివేకి, సిగ్గు గల వ్యక్తి ఎలా భావించగలడు? సత్యమైన విశ్వాసము గల వ్యక్తి ఇలా ఎన్నడు భావించలేదని నా భావన. భూమ్యాకాశముల సృష్టి గురించి గ్రహించిన వారు నిజమైన దేవుణ్ణి గుర్తించినట్లే దుఆ ఆమోదముతో సైతం అల్లాహ్ తఆలాపై నమ్మకము కలుగుననే విషయము వాస్తవమైనది."

(అయ్యాముస్సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, :పుట 259)

గౌరవనీయులైన ప్రేక్షకులారా! ప్రపంచ మతముల చరిత్ర, ఆచారముల ప్రకారము మనకు చాలా స్పష్టంగా ఒక విషయము కనిపించును. అదేమనగా దేవుని తరపున అవతరించు ప్రతి సందేశహరుడు దుఆ ఆమోదము ద్వారా దైవ ఉనికికి నిదర్శనము ఇచ్చెను. వివిధ సందేశహరులు, వారి వ్యతిరేకులను ప్రస్తావిస్తు దుఆ ఆమోదపు అనేక సంఘటనలను పవిత్ర ఖుర్ఆన్ వివరించెను. హ౼జ్రత్ ఆదమ్ అలైహిస్సలాం దుఆ, దైవ సంబంధము వల్లనే వారి కాలపు దుష్టుడు, అహంకారి ఇబ్లీస్, అతని అనుయాయులు శిక్షకు గురై, దైవ సన్నిధి నుండి బహిష్కరించబడిరి. హ౼జ్రత్ నూహ్

అలైహిస్సలాంను వారి జాతి నిరాకరించి చాలా బాధలకు గురి చేసి, వారిని అవమానపర్చెను. అప్పుడు వారిట్లు దుఆ చేసిరి. رَبِّ لَا تَذَرْ عَلَى الْاَرْضِ مِنَ الْكٰفِرِيْنَ دَيَّارًا (నూహ్:27) అనగా "ఓ నా ప్రభువు! భూమిపై అవిశ్వాసుల ఏ గృహము కూడ మిగుల కూడదు". ఓ అల్లాహ్! ఇటువంటి కృతఘ్నులు, దురదృష్టవంతులు, గర్వితులను ప్రపంచములో మిగలకుండా చేయుము. దీని ఫలితముగా ఎటువంటి వరద వచ్చినదనగా నగరములకు నగరములు కొట్టుకుపోయినవి. నూహ్ అలైహిస్సలాం నావ ఎక్కిన వారు మాత్రమే ప్రాణాలతో మిగిలిరి. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం దుఆ ఫలితముగనే నమ్రూద్ అగ్ని పుష్పముల రూపములో మారిపోయెను. వారి దుఆ మహిమ వల్లనే వారి సంతానములో తరతరాలుగా అనన్య సందేశహరులను అల్లాహ్ తఆలా పంపించెను. వారిలో హజ్రత్ మూసా అలైహిస్సలాం, హజ్రత్ ఈసా అలైహిస్సలాం, చివరలో మన ప్రియమైన నాయకులు హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ కిరీటం తమ తలపై ధరించి ప్రపంచములో ప్రభవించిరి. హజ్రత్ మూసా అలైహిస్సలాం దుఆ ఫలితముగనే వారి చేతిలో వున్నటువంటి ఒక సాధారణ కఱ్ఱ మాంత్రికుల మంత్రదండములకు ధీటుగా కొండచిలువగా మారి, మాంత్రికులు విశ్వాసము ప్రకటించుటకు కారణమయ్యెను. ఫిర్ఔన్ వంటి క్రూరుడు, కఠినుడు తన సైన్యముతో సహా ఇస్రాయీల్ సంతతిని వెంబడించెను, అప్పుడు మూసా జాతీయులు భయపడి اِنَّا لَمُدْرَكُوْنَ అనగా మేము పట్టుబడితిమని మొత్తుకొనిరి. కాని అల్లాహ్ తఆలా హజ్రత్ మూసా అలైహిస్సలాం దుఆను ఆమోదించి వారికి ఇట్లు అభయమిచ్చెను. كَلَّا ۚ اِنَّ مَعِيَ رَبِّيْ سَيَهْدِيْنِ (అష్షుఅరా:63) అనగా (మూసా) సమాధానముగా "ఎన్నడు ఇట్లు జరుగదు నా ప్రభువు నా వెంట నున్నాడు. అతడు నాకు విజయ మార్గము చూపున"నెను. తర్వాత ఏమైనది? ఫిర్ఔన్, అతని సైన్యము మునిగిపోయెను. మూసా జాతీయులు సురక్షితంగా కన్ఆన్ (ఇజ్రీయీల్)కు చేరుకొనిరి. యూదులు హజ్రత్ ఈసా అలైహిస్సలాంను అసత్యుడని నిర్ణయించి, శాపపు మరణము చెంది అసత్యులుగా భావించబడవలెనని వారిని శిలువపై చంపదలచిరి. కాని హజ్రత్ మసీహ్ గతస్మనే అనే తోటలో రాత్రి రోధిస్తు ఇట్లు దుఆలు చేసిరి. ఓ అల్లాహ్! సాధ్యమైనచో నన్ను ఈ ఆపద నుండి రక్షించుము. శిలువపై వారిని ఎక్కించినప్పుడు ఈలీ ఈలీ లిమా సబఖ్తానీ అనగా ఓ అల్లాహ్! నువ్వు నన్ను ఎందుకు విడిచిపెట్టినావని దుఆ చేసిరి. ఇదే దుఆ ఫలితముగా హజ్రత్ ఈసా అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా శిలువపై నుండి శాపపు మరణముతో రక్షించడమే కాక వారు శిలువపై నుండి సజీవంగా దించబడిరి. గాయములకు చికిత్స చేసిన అనంతరరం వారు జరూసలేం నుండి వలస చేసి కశ్మీర్ వరకు సుదీర్ఘ ప్రయాణము చేసి చేరుకొనిరి.

గౌ|| శ్రోతలారా! భారత పవిత్ర గడ్డపై హజ్రత్ శ్రీ రాముని దుఆ ఫలితము వల్లనే వనవాసం, నిస్సహాయత, క్లిష్టతరమైన అరణ్య జీవితము గడుపుతున్నను వారు క్రూరుడు, శక్తివంతుడైన రావణాసురున్ని హతమార్చి, లంకను జయించగలిరి. శ్రీ కృష్ణ భగవాన్ దుఆ ఫలితముగనే వారిని ఎదురించిన పాపి, అత్యంత ప్రభావశీలుడైన కన్స్ వంటి రాజు హతమయ్యెను. శ్రీ కృష్ణ మహరాజ్ దుఆ, ఉపదేశము వల్లనే అధిక సంఖ్యాకులైన కౌరులపై పాండవులకు విజయము లభించడమే కాక ప్రపంచానికి గీతా లాంటి పవిత్ర గ్రంథ జ్ఞానము లభించినది. అందరిని మించి మన ప్రియతమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము పూర్తిగా దుఆలో లీనమయ్యెను. వారి సల్లం దుఆ ఫలితముగనే అల్లాహ్ తఆలా ప్రపంచములో ఒక గొప్ప విప్లవము సృష్టించెను. తీవ్ర వ్యతిరేకత, వారి సల్లంను, వారి అనుచరులను, ఇస్లాంను నామరూపాల్లేకుండా చేయాలని ఎన్ని ప్రయత్నములు చేయబడినను కొన్ని సంవత్సరములలోనే ఇస్లాం అరబ్ దేశములో వ్యాపించడమే కాక క్రమేణ మొత్తం ప్రపంచములో ఇస్లాం కీర్తి సంపాదించెను.

ఈ మహా అద్భుత విప్లవము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవీ వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరాస్యుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు.

اَللّٰهم صل
وسلم و بارك عليه و اله بعد همه و
غمه و حزنه لهذه الامة وانزل عليه
انوار رحمتك الى الابد۔

(అనగా ఓ అల్లాహ్! అతనికి శాంతిని, ఆశీస్సులు ప్రసాదించు. అతని అనుయాయులను అనుగ్రహించు. తన ముస్లిం ప్రజల కోసం కష్టాలను భరించిన ఆ ప్రవక్తపై నీ దయా జ్యోతిస్సులను సదా వర్షింపుము.) నేను నా స్వీయ అనుభవముతో చూస్తున్నదేమనగా దుఆల శక్తి నీటి, అగ్ని శక్తి కంటే గొప్పది. వాస్తవానికి స్వభావరీత్యా దుఆ వలె గొప్ప శక్తి కలిగిన మరే వస్తువు లేనే లేదు."

*(బరకాతుద్దుఆ - రూహాని ఖజాయిన్ సంపుటి:6 పుట:10,11)*

గౌ|| శ్రోతలారా! అల్లాహ్ తఆలా తన ఉనికిని నిరూపించుకొనుటకు తమ ప్రవక్తలు, అవతార పురుషుల దుఆలను అధికంగా ఆమోదిస్తాడు. ఈ అంశము ఎంత విశాలమైనదనగా మొత్తం సంఘటనలను ప్రస్తావించుట సముద్రమును కుండలో నింపినట్లగును. అయినను కొన్ని విశ్వాస భరిత సంఘటనలను ఉదాహరణగా ప్రస్తావించదలచితిని.

మన యజమాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసినప్పుడు వారిని సత్యవంతులు, నీతిమంతులు అని కీర్తించే జాతియే వారిని తిరస్కరించడమే కాక వారిని, వారి అనుచరులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసెను. వారిని హత్య చేయుటకు ప్రణాళికలు రచించబడెను. వారి అనేక అనుచరులను హత్య చేసిరి కూడ. ఇంతటి భయంకరమైన కాలములో వ్యతిరేకతలో మక్కాలోని ఇద్దరు శక్తిమంతులైన నాయకులు అందరికంటే ముందుండిరి. ఒకరు అమర్ బిన్ హష్షామ్ (అబూజహల్) మరొకరు ఉమర్ బిన్ ఖత్తాబ్. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలాతో ఇట్లు దుఆ చేసిరి. "ఓ అల్లాహ్! ఈ ఇద్దరు వ్యక్తులు అనగా అమర్ బిన్ హష్షామ్, ఉమర్ బిన్ ఖత్తాబ్‌లోని (నీకు ఇష్టమున్న) ఒక వ్యక్తి ద్వారా ఇస్లాంకు గౌరవము, బలము ప్రసాదించుము."

(తిర్మిజి కితాబుల్ మనాఖిబ్, బాబ్ 18)

అనంతరం అల్లాహ్ తఆలా వారి సల్లం దుఆను అత్యంత గొప్ప రీతిలో అద్భుతంగా ఆమోదించినట్లు ప్రపంచము చూసెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు ఖడ్గము పట్టుకొని ఇంటి నుండి బయలు దేరిన అదే ఉమర్ పవిత్ర ఖుర్ఆన్ గొప్ప సన్మార్గ వైభవము, దుఆ ఖడ్గముతో గాయాలపాలై ఇస్లాం స్వీకరించిరి. తద్వారా ముస్లిములకు చాలా గొప్ప ధైర్యము లభించినది. అన్యారాధకులు ముస్లిముల జీవిత మనుగడను అత్యంత కష్టతరము చేసినప్పుడు వారు సల్లం, వారి అనుచరులు మక్కా నుండి మదీనాకు వలస పోవలసి వచ్చెను. ఈ వలస సంఘటన జరిగి కష్టంగా ఒక్క సంవత్సరం గడిచినదో లేదో హిజ్రి రెండవ సంవత్సరంలో

మక్కా అన్యారాధకులు మదీనాపై దాడి చేసి ముస్లిములను అంతమొందించుటకు ప్రయత్నించిరి. అప్పుడు బదర్ ప్రాంతములో సంభవించిన యుద్ధములో నిస్సహాయ, నిరుపేద ముస్లిముల సంఖ్య కేవలం 313 వుండగా యుద్ధ అనుభవజ్ఞులైన వెయ్యి మంది ఆయుధములు ధరించిన సైనికుల రూపంలో అవిశ్వాసులుండిరి. ఈ సందర్భంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో దుఃఖముతో ఇట్లు దుఆ చేసిరి. "ఓ అల్లాహ్! నేడు ఒక వేళ నువ్వు ఈ కొద్దిపాటి ఏకదైవారాధకులను నాశనము చేసినచో తర్వాత నిన్ను ఎవరు ఆరాధింతురు!!

(బుఖారి కితాబుల్ మఘాజీ అధ్యాయము 4)

బదర్ ప్రాంతములో ఒక గుడిసెలో దుఃఖముతో చేసిన ఈ దుఆ అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడినప్పుడు విసిరిన పిడికెడు ఇసుకను అల్లాహ్ తఆలా పెద్ద తుఫానుగా మార్చి అచేతనంగా వున్న 313 ముస్లిములకు ఆయుధములతో కూడిన వెయ్యి మంది గల క్రూర సైన్యముపై విజయము ప్రసాదించెను.

గౌ॥ సభికులారా! సజీవమైన దేవుని సజీవ సాక్ష్యమునకు మరొక సంఘటన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో మరొకసారి ఇట్లు సంభవించెను. ఈరాన్ చక్రవర్తి ద్వితీయ ఖుస్రుపర్వేజ్ యూదులు రెచ్చగొట్టినందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను బంధించాలని తన యెమెన్ గవర్నర్ బాజాన్‌కు ఇట్లు ఆదేశము పంపెను. ప్రవక్తృత్వ ప్రకటనకర్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను బంధించి నా వద్దకు పంపుము. కనుక వారి సల్లంను బంధించి తీసుకొని రావాలని బాజాన్ ఇద్దరు సైనికులను మదీనాకు పంపెను. ఆయా దూతలు వచ్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ ఆదేశము వినిపించి, ఇట్లు హెచ్చరించిరి. మీరు సల్లం కిస్రా (ఖుస్రుపర్వేజ్) ఆదేశమును నిరాకరించినచో అతడు మిమ్ములను మీ దేశమును నాశనము చేయును. అప్పుడు వారు సల్లం మీరు రేపు ఉదయం వచ్చి నాతో కలవండని ఆ దూతలకు తెలిపిరి. అనంతరం రాత్రి వారు అల్లాహ్ తఆలాతో దుఆ చేసిరి. తద్వారా వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా వారికిట్లు సమాచారము అందించెను. కిస్రా చేసిన ఈ అవమానకర పనికి శిక్షగా మేము అతని కుమారుణ్ణి అతనిపై నియమించాము. కావున ఉదయం వారు సల్లం ఆయా దూతలను ఇట్లు వార్తనందించిరి. నేటి రాత్రి నా దేవుడు మీ దేవుణ్ణి హతమార్చినాడు. ఇలాగే జరిగెను. ఏ రాత్రి అల్లాహ్ తఆలా ఇలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈరాన్ చక్రవర్తి ద్వితీయ ఖుస్రుపర్వేజ్ హత్యకు గురైనట్లు అల్లాహ్ సందేశమందించెనో అదే రాత్రి అతని కుమారుడు షేరూయ అంగ్లములో Siroos అంటారు అతనిని హతమార్చి ప్రభుత్వమును కైవసం చేసుకొనెను. అనంతరం అతడు యెమెన్ గవర్నర్‌కు ఇట్లు ఆదేశమందించెను. ప్రవక్తృత్వ ప్రకటనకర్తను బంధించుటకు నా తండ్రి ఇచ్చిన ఆదేశమును నేను రద్దు చేస్తున్నాను. సుబ్‌హానల్లాహ్.

ఈ వార్తను విని యెమెన్ గవర్నర్ బాజాన్ మాత్రమే కాక ఆ ప్రాంతములో నివసిస్తున్న చాలా మంది ఈరానీ పౌరులు కూడ ఇస్లాం స్వీకరించిరి. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

గౌ॥ శ్రోతలారా! దుఆ ఆమోద సంఘటనలు గతించిన కథలు మాత్రమే కాదు అల్లాహ్ తఆలా ప్రతి కాలములో తన సజీవ ఉనికికి నిదర్శనములు ఇచ్చుటకు మన కాలములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు నిజమైన అభిమాని, దాసుడు సయ్యద్నా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను పంపించెను. వారిట్లు తెలిపిరి.

"సజీవమైన, సర్వస్థితికి కారణుడైన మన దేవుడు మానవుని వలె మాట్లాడుతాడు. మనము ఒక విషయము అడిగి, దుఆ చేసినప్పుడు అతడు శక్తివంతమైన మాటలతో సమాధానము ఇస్తాడు. ఈ పరంపర వెయ్యి సార్లు కొనసాగినను అతడు జవాబు ఇవ్వడానికి వెనుకడుగు వేయడు. అతడు తన వాక్యములో చిత్ర విచిత్ర విషయములను వెల్లడిస్తాడు. మహిమాన్వితమైన శక్తుల దృశ్యములను ప్రదర్శిస్తాడు. తుదకు దేవుడు అనదగు ఉనికి తానే అని నమ్మకము కలిగిస్తాడు."

(నసీమె దావత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 448)

దేవుని ఉనికి నిదర్శనములో వారు అలైహిస్సలాం తమ పుస్తకము హఖీఖతుల్ వహీలో 208 సంకేతములను పొందుపర్చినారు. వాటిలోని ఒక్క సంకేతమును మాత్రమే ప్రవేశపెట్టుతున్నాను. ఇది దేవుని సజీవ ఉనికికి గట్టి సాక్ష్యము. వారిట్లు తెలిపిరి.

"దక్షిణ హైద్రాబాద్ నివాసి అయిన అబ్దుల్ కరీమ్ నామము గల బాలుడు మా పాఠశాలలో విద్యార్థిగా వున్నాడు. దైవికముగా అతణ్ణి పిచ్చి కుక్క కరిసెను. చికిత్స కొరకు మేము అతణ్ణి కసోలీ పంపించాము. కొన్ని రోజుల వరకు కసోలీలో అతనికి చికిత్స చేయబడెను. తిరిగి అతడు ఖాదియాన్ వచ్చెను. కొన్ని రోజుల తర్వాత పిచ్చి కుక్క కరిసిన తర్వాత వెలువడే లక్షణములు అతనిలో బహిర్గతమయ్యెను. నీటితో భయపడడం మొదలుపెట్టెను, చాలా భయంకర స్థితి ఏర్పడెను. అప్పుడు తన మాతృభూమిని విడిచి వచ్చిన ఆ బాలుని పట్ల నాకు చాలా కలత కలిగెను. తద్వారా దుఆ కొరకు ఒక ప్రత్యేక శ్రద్ధ కలిగెను. కొన్ని గంటల తర్వాత ఆ నిస్సహాయుడు మరణించునని ప్రతి ఒక్కరు భావించసాగిరి. విధిలేక అతనిని బోర్డింగ్ నుండి బయటకు తీసి విడిగా వున్న ఒక గృహములో ఇతరుల నుండి అతనిని దూరముగా అన్ని జాగ్రత్తలతో పెట్టబడెను. ఇందుకు ఏమైనా చికిత్స వున్నదా అని కసోలీలో వున్న అంగ్ల వైద్యులను అడుగుతు ఉత్తరము కూడ పంపబడెను. అక్కడి నుండి టెలిగ్రామ్ ద్వారా ఇట్లు సమాధానము వచ్చెను. Sorry Nothing Can be done for Abdul kareem అనగా ఈ దశలో అతనికి ఎలాంటి చికిత్స లేదు. కాని ఈ నిరుపేద, మాతృభూమి నుండి దూరముగా వున్న బాలుని కొరకు నా హృదయములో చాలా శ్రద్ధ కలిగినది. నా మిత్రులు కూడ అతని కొరకు దుఆ చేయాలని చాలా పట్టుబట్టిరి. ఎందుకనగా తన స్వస్థలం నుండి దూరముగా వున్న ఈ బాలుని స్థితి చాలా దయనీయంగా వుండెను. అతను మరణించినచో చాలా పెద్ద ఎత్తున అతని మృతి శత్రువుల సంతోషమునకు అవకాశము కల్పించునని కూడ ఆలోచన కలిగెను. అప్పుడు నా మనసు అతని కొరకు చాలా బాధకు గురై వ్యాకులత చెందెను. స్వంత శక్తితో ఏర్పడని శ్రద్ధ మహిమాన్వితంగా కలిగెను. ఎందుకనగా అది కేవలం దేవుని శుభముతో కలుగును, అలా శ్రద్ధ కలిగినప్పుడగు అది దేవుని అనుమతితో ఫలితము కూడ చూపించును. తద్వారా మృతులు కూడ జీవించగలరు. సారాంశమేమనగా అతని కొరకు అల్లాహ్ తఆలా ఆమోదించే స్థితి ఏర్పడెను. తీవ్ర శ్రద్ధ ఏర్పడి, బాధ నా హృదయమును అవహించుకొన్నప్పుడు వాస్తవానికి మృతునిగా మారిన ఆ రోగిపై దుఆ లక్షణములు వెలువడడం మొదలయ్యెను. ఇంతకుముందు అతడు నీటితో భయపడేవాడు, వెలుతురు నుండి దూరము పారిపోయేవాడు కాని అకస్మాత్తుగా ఆరోగ్యములో మార్పులు ఏర్పడి స్వస్థత కలగడం మొదలయ్యెను. ఇప్పుడు నాకు నీటితో భయము కలగడం లేదని అతడనెను. అప్పుడు అతనికి త్రాగు నీరు ఇవ్వగా అతడు నిర్భయంగా త్రాగెను. అనంతరం నీటితో వుజూ చేసుకొని నమాజ్ కూడ చదివెను. రాత్రంతా ప్రశాంతంగా నిద్ర పోయెను. ఇలా భయభ్రాంత స్థితి దూరమయ్యెను. తుదకు కొన్ని రోజులలో అతనికి సంపూర్ణ ఆరోగ్యము కలిగెను. అప్పుడు అల్లాహ్ తఆలా నా మనసులో వెంటనే ఇట్లు ఆలోచన కల్పించబడెను. అతనిలో ఏర్పడిన పిచ్చితనపు స్థితి అతనిని

పిచ్చితనముతో చంపుటకు కాక అల్లాహ్ తఆలా సంకేతము వెలువడుటకు ఇలా జరిగెను. పిచ్చి కుక్క కరిసిన తర్వాత అతనిలో పిచ్చితనపు లక్షణములు వెలువడడం మొదలైన తర్వాత ఇంతటి క్లిష్ట పరిస్థితిలో స్వస్థత కలిగి ఆరోగ్యము కుదుట పడడం ఎన్నడు చూడలేదని అనుభవజ్ఞులు అంటుంటారు." (అనుబంధము హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 480)

సభికులారా! నేడు వైద్య శాస్త్రము చాలా అభివృద్ధి చెంది చికిత్స లేని అనేక వ్యాధులకు చికిత్సను పరిశోధించడం జరిగినది. ప్రస్తుతం పిచ్చి కుక్క కరిసిన తర్వాత ఆంటీ రబీస్ టీకా వేయడంతో వ్యాధి నయం అవుతుంది. కాని వ్యాధి తిరగబడినప్పుడు నేటికి సైతం ఎలాంటి చికిత్స లేదనే విషయము వాస్తవమైనది. కనుక ఈ సంకేతము అల్లాహ్ తఆలా శక్తికి, అతని ఉనికికి ఒక సజీవమైన సాక్ష్యము.

గౌ॥ సభికులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వాత అహ్మదియ్యహ్ జమాఅత్‌లో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడినది. అహ్మదియ్యహ్ ఖలీఫాలు (ఉత్తరాధికారుల) ద్వారా కూడ అల్లాహ్ తఆలా తన ఉనికికి సాక్ష్యము చూపిస్తున్నాడు. సమయానుసారము ముఖ్యమైన కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తున్నాను.

హజ్రత్ మౌలానా నూరుద్దీన్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ హయాంలోని విషయమిది. హజ్రత్ చౌధ్రీ హాకిమ్ దీన్ గారు ఖాదియాన్‌లోని బోర్డింగ్ హౌస్‌లో ఒక సాధారణ ఉద్యోగిగా వుండిరి. వారి మొదటి సంతానము సందర్భమున వారి భార్య తీవ్ర అనారోగ్యానికి గురైరి. వారిట్లు తెలిపిరి. మరో దారి లేక నేను రాత్రి పదకొండు గంటలకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ఇంటికి చేరుకొని ఇప్పుడు నేను హుజూర్ గారితో భేటీ కాగలనా అని కాపలాదారుణ్ణి అడిగితిని. లేదని కాపలాదారుడు సమాధానమిచ్చెను. కాని హుజూర్ నా మాట విని నన్ను లోపలికి పిలిచిరి. నేను భార్య బాధను తెలిపితిని. వారు దుఆ చేసి ఖర్జూరముపై ఊది నాకిస్తు దీనిని తీసుకెళ్లి నీ భార్యకు తినిపించుము, ప్రసవం తర్వాత నాకు కూడ సమాచారము అందించుమని సూచించిరి. హజ్రత్ హాకిమ్ దీన్ ఇట్లు తెలిపిరి. నేను ఆ ఖర్జూరమును నా భార్యకు తినిపించితిని. ఆ ఖర్జూరము మహిమాన్వితంగా ప్రభావము చూపడం మొదలు పెట్టెను. కొద్ది సమయము తర్వాతనే ప్రసవం జరిగెను. రాత్రి పూట హుజూర్ నిద్రిస్తున్నారని భావించి నేను హుజూర్‌ను నిద్ర లేపడం సముచితము కాదని ఊహించితిని. ఉదయం ఫజ్ర్ నమాజ్ తర్వాత హాజరై విషయము మొత్తం విన్నవించుకొంటిని. బదులుగా హుజూర్ ఇట్లనిరి. ప్రసవం తర్వాత మీరు భార్యాభర్తలిద్దరు ప్రశాంతంగా నిద్రపోయిరి. నాకు కూడ సమాచారము అందించినచో నేను కూడ విశ్రాంతి తీసుకొనేవాడిని. నేను రాత్రంతా నీ భార్య కొరకు దుఆ చేస్తూ వుంటిని. ఈ సంఘటన తెలుపుతు హాకిమ్ దీన్ గారు అచేతనంగా రోధించసాగిరి. చప్రాసి అయిన హాకిమ్ దీన్ స్థాయి ఏమిటి, గొప్ప నూరుద్దీన్ స్థాయి ఎక్కడ?

(దిన పత్రిక అల్ ఫజల్ దుఆ సంచిక 28 డిసంబర్ 2015 పుట 43)

అహ్మదియ్య ఉత్తరాధికారుల గొప్పతనమిది. వీరు జమాఅత్ సభ్యుల పట్ల ఎంతో కరుణామయులు, దయామయులు. వారి దుఃఖములను తమ యదలో పెట్టుకొని రాత్రంతా బాధ పడుతు, వారి మేలు, శ్రేయస్సు కొరకు దుఆలు చేస్తుంటారు.

ఇదే మనోభావాలను తెలుపుతు జమాఅత్‌నుద్దేశించి ఒకసారి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

"మీ కొరకు ఒక వ్యక్తి మీ బాధలను గ్రహించుచున్నాడు, మిమ్ములను ప్రేమిస్తాడు, మీ దుఃఖమును తమ దుఃఖముగా భావిస్తాడు, మీ కష్టమును తమ కష్టముగా భావిస్తాడు, మీ కొరకు అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆలు చేస్తుంటాడు......అతడు మీ కొరకు తన దేవుని ఆస్థానములో రోధిస్తాడు."

హజ్రత్ సయ్యదహ్ మెహెర్ ఆపా ఇట్లు తెలిపిరి. 1953 సం॥ అల్లర్ల కాలములో కేవలం అహ్మదియ్యత్‌తో గల శత్రుత్వము వలన హజ్రత్ మియాఁ నాసిర్ అహ్మద్ గారు (తృతీయ ఖలీఫా), మిర్జా షరీఫ్ అహ్మద్ గారు రజియల్లాహు అన్‌హు బంధించబడిరి. రాత్రి భోజనము సమయమున వారిద్దరి ప్రస్తావన వచ్చినప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా వారిని కరుణించుగాక! వారు ఏ తప్పు చేయలేదనే అపరాధము వలన మాత్రమే వారు బంధించబడిరి. అందుకే నాకు నా అల్లాహ్‌పై సంపూర్ణ నమ్మకమున్నది. వారిని అతడు త్వరలోనే కరుణించును."

వారిట్లు తెలిపిరి. ఇషా నమాజ్ కొరకు వారు (రజి) నిలబడిరి. అప్పుడు దుఆలో ఏర్పడిన రోధన, దుఃఖమును నేను మరచిపోలేను. ఇదే పరిస్థితి తహజ్జుద్ నమాజ్‌లో కూడ వుండెను. పొద్దు ఎక్కిన తర్వాత తపాలా సమయము అయినప్పుడు అందిన మొదటి టెలిగ్రామ్‌లోనే హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ (రజి), మియాఁ నాసిర్ అహ్మద్ గారు విడుదలైనారనే శుభవార్త వుండెను. ఎంత తొందర నా దేవుడు దుఆ ఆమోదపు మహిమ చూపించెను.

(దిన పత్రిక అల్ ఫజల్ దుఆ సంచిక 28 డిసంబర్ 2015 పుట 43)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కాలములోని విషయమిది. ముహమ్మద్ అమీన్ ఖాలిద్ గారు జర్మనీ నుండి ఇట్లు వ్రాసిరి. నేటికి 45 సం॥ల పూర్వము నా యద ఎముకలో నొప్పి ఏర్పడెను. వివిధ వైద్యులతో చికిత్స చేయించితిని. అన్ని రకాల పరీక్షలు చేయించబడెను. కాని నొప్పిలో ఎలాంటి తగ్గుదల లేకుండెను. వైద్యులు కూడ విధిలేక నాకు చికిత్స లేదని చెప్పిరి. మిగిలి వున్న జీవితము ఈ నొప్పితోనే గడపమని సలహా ఇచ్చిరి. అప్పుడే 1980 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ హంబర్గ్ పర్యటనకు వచ్చిరి. స్వాగతం కొరకు నేను కూడ వరుసలో నిలబడితిని. కరచాలనం చేస్తూ నేను నా బాధను తెలిపి, దీనికి చికిత్స లేదని, ఈ నొప్పితో నాకు మోక్షము లభించదని వైద్యులు చెప్పిన విషయము కూడ తెలిపితిని. బదులుగా హుజూర్ ఎంతో వైభవంగా ఇట్లనిరి. ఆరోగ్యము లభించదని ఎవరన్నారు. అనంతరం హుజూర్ (రహ్మ) నా చొక్కా గుండిని స్వహస్తాలతో విప్పి, నా యదపై గుండ్రము గీసి ఇక్కడ నొప్పి అవుతుందా అని అడిగిరి. అవును హుజూర్ అని నేను సమాధానిమిచ్చితిని. బదులుగా హుజూర్ ఇట్లనిరి. మనము దుఆ చేయుదుము, స్వస్థత కలుగును. ఇన్‌షాఅల్లాహ్. బాధ పడకండి. అనంతరం అమీన్ గారిట్లు తెలిపిరి. ఈ సంఘటన జరిగి 35 సంవత్సరములు గడిచి పోయినవి. ఆ నాటి నుండి నేటి వరకు ఆ నొప్పి నాకు మరెప్పుడు కలుగలేదు.

శక్తితో తన ఉనికికి సత్యమైన సాక్ష్యము ఇస్తాడు
కనిపించని అతని ప్రత్యక్ష రూపం ఇదే

గౌ॥ సభికులారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహిరాబె రహిమహుల్లాహ్ దుఆ ఆమోద విశ్వాసభరితమైన ఒక సంఘటన ఇట్లు గలదు. పశ్చిమ ఆఫ్రికా నగరము ఘానాకు చెందిన ఒక చీఫ్ నానా ఓజీఫో గారు మతపరంగా క్రైస్తవులు. అపనమ్మకాలను విశ్వసించే జాతీయులు. వారి భార్య గర్భం ప్రతిసారి పడిపోయేది. వారు క్రైస్తవ పాద్రీలు, మంత్రాలు చదివే వారిని ఆశ్రయించారు. కాని ఎలాంటి లాభము కలుగలేదు. ప్రతి చోట వారికి నిరాశయే ఎదురైనప్పుడు చివరికి అహ్మదియ్యహ్ జమాఅత్ ఇమామ్ ఇబ్నుల్ వహాబ్ ఆదమ్ గారిని ఆశ్రయించి, ఇట్లనిరి. నేను క్రైస్తవుడనే, కాని దుఆ విషయములో నాకు క్రైసత్వ మతంపై నమ్మకము సడలినది. మీ దుఆలను దేవుడు ఆమోదిస్తాడని నేను విన్నాను. మీరు నా తరపున పరిస్థితులన్నిటిని వ్రాసి మీ ఇమామ్‌కు దుఆ చేయాలని పంపండి. కావున వహాబ్ ఆదమ్ గారు వారి ఉత్తరమును హుజూర్ గారికి పంపిరి. అనంతరం వారి భార్య గర్భము దాల్చిరి. ఇప్పుడు ఈ పాప మరణించడమే కాక భార్య కూడ మరణించును. (12వ పేజలో చదవండి)

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిదర్శనం: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి

మునీర్ అహ్మద్ ఖాదిమ్, ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ దక్షిణ భారత దేశం

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్-అర్రహ్మా నిర్రహీం-మాలికి యౌమిద్దీన్-ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ-సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)

గౌ॥ సభాధ్యక్షులు గౌరవనీయులైన శ్రోతలారా! నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ఆధారంగా అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి" అని మీరు ఇప్పటికే విన్నారు. అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతి ప్రకారము ఎప్పుడైనా ఒక అవతారపురుషున్ని, ప్రవక్తను పంపిననప్పుడు ఎంతో బలహీన, దీన స్థితిలో అతను అవతరించును. ప్రవక్త, అతనిని నమ్మినవారు తమ ఆధ్యాత్మిక ప్రయాణమును చాలా పీడిత స్థితిలో ప్రారంభిస్తారు. ప్రపంచము వారిని హింసించును, బాధ పెట్టును, ఇలా వారి ప్రాపంచిక జీవితమును చాలా కఠినతరం చేయును. నలు వైపుల నుండి వారిని బాధలకు గురి చేయును. వారు అవమానమును ఎదుర్కొంటారు. బెదిరింపులకు గురవుతారు. హీనులుగా భావించబడుతారు. అతడు తనను పంపించిన అల్లాహ్ పేరును వ్యాపింపజేయుటకు, అతని సహాయముతోనే తన గమ్యము వైపు వెళ్తుందును. అల్లాహ్ అతని హస్తమును పట్టుకొని అతనికి అతనిని విశ్వసించినవారికి ధైర్యము కల్పిస్తాడు. అతని సత్య నిదర్శనముగా భయపడకు అని చెప్తాడు.

اِنَّ الَّذِیۡنَ یُحَآدُّوۡنَ اللّٰہَ وَ رَسُوۡلَہٗۤ اُولٰٓئِکَ فِی الۡاَذَلِّیۡنَ ﴿۲۱﴾ کَتَبَ اللّٰہُ لَاَغۡلِبَنَّ اَنَا وَ رُسُلِیۡ ؕ اِنَّ اللّٰہَ قَوِیٌّ عَزِیۡزٌ ﴿۲۲﴾

అనగా అల్లాహ్‌ను అతని ప్రవక్తను వ్యతిరేకించు వారు నిశ్చయముగా నీచులలో గణింపబడుదురు. "నేను, నా ప్రవక్తలు గెలుపొందుదురని" అల్లాహ్ నిర్ణయించి వున్నాడు. అల్లాహ్ నిశ్చయముగా బలవంతుడు. శక్తిమంతుడు. (అల్ ముజిదలహ్:21-22)

అల్లాహ్ తఆలా తన అవతారాపురుషులకు ధీమా కల్పిస్తు ఇట్లనెను.

وَ لَقَدۡ سَبَقَتۡ کَلِمَتُنَا لِعِبَادِنَا الۡمُرۡسَلِیۡنَ ﴿۱۷۲﴾ اِنَّہُمۡ لَہُمُ الۡمَنۡصُوۡرُوۡنَ ﴿۱۷۳﴾ وَ اِنَّ جُنۡدَنَا لَہُمُ الۡغٰلِبُوۡنَ ﴿۱۷۴﴾

అనగా మా నిర్ణయము మా దాసులు అనగా ప్రవక్తల కొరకు ముందే జరిగి వున్నది. (అదేమనగా) వారికి సహాయము చేయబడును. మా సైన్యమే (విశ్వాసుల పక్షము) జయము పొందును.

(అస్సాఫాత్:172-174)

సారాంశమేమనగా సందేశహరులందరు ఎంతో బలహీన స్థితిలో అవతరిస్తారు. అనంతరం ఆయా బలహీనుల సత్య సంకేతము ఏమగుననగా అన్ని రకాల బాధలను భరిస్తుంటారు కాని సహనమును కోల్పోరు. ప్రవక్తకు అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించును.

وَ اسۡتَعِیۡنُوۡا بِالصَّبۡرِ وَ الصَّلٰوۃِ ؕ وَ اِنَّہَا لَکَبِیۡرَۃٌ اِلَّا عَلَی الۡخٰشِعِیۡنَ ﴿۴۶﴾

అనగా శాంతిచిత్తులై ప్రార్థనలు (నమాజ్) చేయుచూ సహాయ్యమును అర్థింపుము. నిజమునకు వినయశీలురకే ఇది సాధ్యము. (అల్ బఖరహ్:46)

ఇంకా ఇట్లు దుఆ నేర్పించెను.

رَبَّنَاۤ اَفۡرِغۡ عَلَیۡنَا صَبۡرًا وَّ ثَبِّتۡ اَقۡدَامَنَا وَ انۡصُرۡنَا عَلَی الۡقَوۡمِ الۡکٰفِرِیۡنَ

అనగా 'ఓ మా ప్రభువు! మాపై సర్వ క్షమాశక్తిని వర్షించుము. యుద్ధ రంగమున మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుతున్న పోరాటము నందు మాకు సహాయము నందించుము. (అల్ బఖరహ్:46)

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు నుండి అనగా హజ్రత్ ఆదమ్ అలైహిస్సలాం నుండి వారి సల్లం వరకు ఈ దైవ పద్ధతిని అవలంభించడం జరిగింది. వాస్తవానికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు వారి అనుచరులు అతి పీడిత జీవితము గడిపినారని ఇస్లాం చరిత్ర సాక్ష్యముగా వున్నది. వారి సమాజ హక్కులు హరించబడెను. వారు ఇండ్ల నుండి వెల్లగొట్టబడిరి. వారికి హత్యా బెదిరింపులు ఇవ్వబడెను. వారిలో అనేక మంది హతమార్చబడిరి. ఈ హత్యోదంతం అనేక సంవత్సరములు కొనసాగెను. ముస్లిములు సహనము వహించి, దుఆలో అల్లాహ్ సహాయము కోరిరి. ఈ పీడితుల గొప్పతనము ఏమనగా హింసలు, దౌర్జన్యములు భరించి తీవ్ర ఇబ్బందులకు గురైనను వారికి అల్లాహ్ విజయము ప్రసాదించినప్పుడు వీరు తమ శత్రువులను క్షమిస్తారు. ఇదే సత్యమునకు అద్భుత సంకేతము.

గౌ॥ శ్రోతలారా! ఇదే దేవుని పద్ధతి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసులు ఈ కాలపు మసీహ్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర కాలములో కూడ కొనసాగెను. వారి అలైహిస్సలాం ఈ శుభకర కాలములో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే ఇట్లు భవిష్యవాణీలు చేసిరి. వారి కాలము కూడ ఇబ్బందులతో మొదలగును, వారి కాలపు దురదృష్టవంతులైన వ్యతిరేకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులతో వ్యవహరించిన విధంగానే వారితో వ్యవహరింతురు. దీని గురించి ప్రపంచ నాయకులు, మహిమలు నేటికి కొనసాగుతున్న హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. ఇస్రాయీల్ సంతతివారు 72 వర్గములలో విభజించుకొనిరి. నా పక్షము 73 వర్గములలో విభజించుకొనును. ఒక్కటి తప్ప మిగతావన్ని నరకములో పడును. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఒక్కదాని లక్షణము ఉమిటి? అని ప్రజలు అడిగిరి. వారిట్లు బదులిచ్చిరి. దాని లక్షణము ఏమనగా నా ఆరంభ పరిస్థితి, నా అనుచరుల పరిస్థితి వలె వారి స్థితి వుండును. నేను, నా అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొన్నాము. అలాగే వాగ్దత్త మసీహ్, అతని అనుచరులు వ్యతిరేకతను ఎదుర్కొందురు.

మహా గొప్ప పుణ్యాత్ములు హజ్రత్ ముహియుద్దీన్ ఇబ్నె అరబి రహ్మతుల్లాహ్ అలైహి ఇట్లు వ్రాసిరి. **ఇజా ఖరజ హాజల్ ఇమాముల్ మహ్దియ్యు లమ్ యకుల్లహు ఆదావున్ ఇల్లల్ ఫుఖహాఅ ఖాస్సతన్** అనగా ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరించినప్పుడు అతని కాలములో విద్యావంతులు ప్రత్యేకంగా అతనికి శత్రువులుగా మారుదురు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ కాలములో భవిష్యవాణి ప్రకారము వారి బంధువుల నుండి ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా మౌల్వీలు అతిఘోరంగా వారికి వ్యతిరేకులుగా మారిరి.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువులలో

వారి చిన్నాన వరుస సోదరులు మిర్జా నిజాముద్దీన్, మిర్జా ఇమాముద్దీన్ వారికి బద్ధ శత్రువులుగా మారి ఇట్లనేవారు. వారు (అ) నవూజుబిల్లాహ్ దుకాణము తెరుచుకున్నారు. కొన్ని సార్లు వారు వారి (అ) ఇంటి వైపు ముఖము పెట్టి రాత్రంతా తిట్టుటకు ఒకరిని నియమించేది. ఒక సారి ఇటువంటి వ్యక్తి గురించే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పాపం! రాత్రంతా తిట్టి తిట్టి అలసిపోయాడు. కొంత భోజనము పంపండి. సుబహానల్లాహ్! తమ యజమాని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము లో వీరి (అ) ప్రవర్తనలు ఎంతో గొప్పగా వుండెను. ఖాదియాన్‌లో వారి బంధువులతో పాటు అహ్మదియేతరులు, ముస్లిమేతరులు కూడ తీవ్ర వ్యతిరేకత, బద్ధ శత్రుత్వము నెరిపేవారు. ఒకసారి హజ్రత్ అహ్మద్ నూర్ కాబ్లీ గారిట్లు వేడుకొనిరి. హుజూర్! శత్రువులు చాలా ఇబ్బంది పెడుతున్నారు, దూషిస్తున్నారు. ఎదురించుటకు మాకు మీరు అనుమతి ఇవ్వండి. బదులుగా వారు (అ) ఇట్లనిరి. సహనము పాటించండి. సహనమును ఎన్నడు వీడకండి. సహనము వహించలేనిచో కాబుల్‌కు వెళ్లిపోండి. అడ్డుగా గోడ నిర్మించి వారి (అ) దారిని అడ్డుకొనిరి. తద్వారా వారికి, వారి అనుచరులకు తీవ్ర ఇబ్బంది కలిగెను. వాజ్యము మోపబడెను. హుజూర్ అలైహిస్సలాం వాజ్యము గెలిచిరి. మీరు వారితో నష్టపరిహారము వసూలు చేసుకోగలరని చెప్పబడగా హుజూర్ వారిని క్షమించిరి. ఇది బంధువుల స్థితి. రెండవ వైపు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ మొత్తం భారత దేశములో పర్యటించి 200 మంది మౌల్వీలతో ఫత్వాలు సమకూర్చి నవూజుబిల్లాహ్ వారు (అ) అవిశ్వాసులు, దజ్జాల్, వారి వెనుక నమాజ్ ఆమోదించబడదని, వారికి సలాం చేయుట లేదా మాట్లాడుట, సామాజిక సంప్రదింపులు నెరుపుట అధర్మమని తీర్పు వెల్లడించెను.

దీని ఫలితముగా మొత్తం భారత దేశములో వ్యతిరేకత తూఫాన్ వీచెను. అహ్మదీయులు దండించబడుతుండిరి, వారి ఆస్తులను దోచుకుంటుండిరి. తుదకు కొందరిని హతమార్చిరి. వీరిలో హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ గారు అమరులు, హజ్రత్ మౌలానా అబ్దుల్లతీఫ్ గారల అమరులై అహ్మదియ్యత్ ఆకాశములో ప్రకాశిస్తున్న నక్షత్రములుగా మారిరి.

ఒక వైపు వ్యతిరేకత ఎదురవుతున్నను మరో వైపు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా జమాఅత్ అభివృద్ధి గురించి వార్తలు అందింస్తుండెను. వారికి గొప్ప విజయముల శుభవార్తలు అందింస్తుండెను. వారికి శుభవార్తనిస్తు అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

"నువ్వు ఓటమికి గురైన అనగా బాహ్యారూపంలో ఓటిమికి గురైన తర్వాత విజయుడగుదువు. నీకు శుభము జరుగును. నీవు మోయలేని భారమును మొత్తం మేము దించివేయుదుము. నీ వ్యక్తిత్వము, నీ గౌరవము, నీ ప్రతిష్టను అల్లాహ్ తఆలా వ్యాపింపజేయదలచెను. అల్లాహ్ తఆలా నీ ముఖమును ప్రత్యక్ష పరచును. నీ నీడ పొడిగించబడును. ఒక హెచ్చరించువాడు ప్రపంచములో అవతరించెను. ప్రపంచము అతనిని అంగీకరించలేదు. కాని అల్లాహ్ తఆలా అతనిని ఆమోదించి, పెద్ద దాడులతో అతని సత్యమును బహిర్గతపరచును. త్వరగా అతనికి ఒక పెద్ద దేశమును అందించును.... నిధులు అతని కొరకు తెరువబడును....నేను నీకు భూ అంచుల వరకు గౌరవముతో ఖ్యాతిని ప్రసాదింతును. మేము నిన్ను మసీహ్ ఇబ్నె మర్యమ్‌గా చేసితిమి." (తజ్కిరహ్:148-149)

గౌ॥ శ్రోతలారా! ఈ మహా అద్భుత భవిష్యవాణీల మేరకు ఆకాశ విజయముల పరంపర హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలములోనే మొదలైనది. వారు 1884వ సం॥లో బరాహీనె అహ్మదియ్యహ్ రచించినప్పుడు మొత్తం దేశములో అది ప్రశంసలు అందుకున్నది, దాని ద్వారా ఇస్లాం గౌరవము, స్థాయి ప్రత్యక్షం కావడం మొదలైనది. వ్యతిరేకులు సైతం ఇట్లనిరి. వారు బరాహీనె అహ్మదియ్యహ్ ద్వారా ఇస్లాంకు గొప్ప సేవలందించారు. 1400 సం॥లలో దానికి సాటి లేదు. 1891వ సం॥లో దైవాదేశము, సువార్తవాణి ప్రకారము మసీహ్, మహ్దీ అని ప్రకటించినప్పుడు తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. అప్పటి ప్రముఖ మౌల్వీలలో ఒకరైన మౌల్వీ నజీర్ హుసేన్ ఢిల్లీ, మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ, ముహమ్మద్ బషీర్ గారు చర్చలు జరిపారు. మౌల్వీలు పవిత్ర ఖుర్ఆన్, హదీస్ నుండి వారు మసీహ్ జీవించి వున్నారని నిరూపించలేక పోయారు. ఈ గొప్ప విజయము ఇప్పటికి కొనసాగుతుంది. ఇప్పుడైతే మౌల్వీలు మసీహ్ బ్రతికి ఉన్నారనే అంశమున మాట్లాడానికే జంకుతారు. ప్రస్తుతం మసీహ్ మరణము, ఖత్మె నబువ్వత్, వాగ్దాత్త మసీహ్ సత్యము లాంటి అంశముల గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసుల నుండి నిదర్శనములు ఇవ్వలేక తిట్ల పురాణంతోనే సరిపెట్టు కుంటున్నారు. పవిత్ర ఖుర్ఆన్ స్పష్టంగా ఇట్లు తెలిపెను.

يٰحَسۡرَةً عَلَى الۡعِبَادِ ۚ مَا يَاۡتِيۡهِمۡ مِّنۡ رَّسُوۡلٍ اِلَّا كَانُوۡا بِهٖ يَسۡتَهۡزِءُوۡنَ

అనగా వారి వద్దకు ఏ ప్రవక్త ఎప్పుడు వచ్చినను వారు అతనిని నీచముగా చూచుచు (పరిహసించుచుందురు) (నిరాకరించు) దాసులపై విచారము. (యాసీన్:31)

1891వ సం॥లోనే జల్సా సాలానా (వార్షిక సభ)కు పునాది వేసి అల్లాహ్ తఆలా తెలిపిన ప్రకారం ఇట్లు ప్రకటించిరి.

"ఈ సభను సాధారణ సభల వలె భావించకండి. సత్యమును బలపర్చుటకు, ఇస్లాం కలిమా విజయము కొరకు దీనికి పునాది వేయబడెను. దీని పునాది రాయిని అల్లాహ్ తఆలా స్వహస్తముచే పెట్టెను. దీని కొరకు జాతులను సిద్ధము చేశాడు. అవి త్వరలోనే వచ్చి ఇందులో ప్రవేశించును. ఎందుకనగా ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పని. అతనికి ఏదియును అసాధ్యము కాదు."

(మజ్మూఅ ఇష్తిహారాత్, సంపుటి 1, పుట 361, ఇష్తిహార్ సంఖ్య 91, ప్రచురణ ఖాదియాన్ 2019)

అప్పుడు మొదటి సభలో 70 మంది పాల్గొనిరి. శత్రువులు వారిపై ఫత్వాలు జారి చేయించి ముస్లిములను వారితో కలవకుండా చేస్తూ వారి బైఅత్ చేయకుండా నిలువరించిరి. అటువంటి శత్రువులందరు ఘోరంగా విఫలమైరి. ఖాదియాన్‌లో రాకపోకలు అధికమయ్యెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత అహ్మదియ్యహ్ ఖిలాఫత్ మొదటి సంవత్సరం మొదటి వార్షిక సభలో మూడు వేల మంది పాల్గొనిరి. అలాగే ఖిలాఫత్ కాలములో జల్సా సాలానా అలంకరణలు అన్ని విధాలా పెరుగుతూ పోయినవి. సభ ప్రేక్షకుల సంఖ్య వందలు, వేల నుండి లక్షల వరకు చేరెను. ప్రపంచములోని పాతిక దేశాల ప్రతినిధులు పాల్గొనసాగిరి. మేధావులైన అహ్మదియేతరులు, ముస్లిమేతరులు, రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రభుత్వ అధికారులు ఇందులో పాల్గొనడం, ఇందుకు తమ సందేశములు పంపడంను తమకు గర్వ కారణంగా భావించసాగిరి. ప్రతి మతమును ప్రేమ, ఆప్యాయత, శాంతి కొరకు పిలుపునిచ్చేందుకు ఒక వేదిక లభించినది. ఇచట కులమతాలు, ప్రాంతాలకతీతంగా ప్రతి ఒక్కరు తమ శాంతియుతత సందేశమును అందిస్తారు. అల్‌హందులిల్లాహ్. ఇప్పుడు ఈ సభ ఎమ్.టి.ఏ. ద్వారా ప్రపంచ నలుమూలలో సైతం తిలకించ బడుతుంది. ప్రపంచములోని అనేక భాషలలో దీని ప్రత్యక్ష అనువాదము చేయబడుతుంది. 2021వ అనగా ఇదే సంవత్సరంలో జరిగిన ఇంగ్లాండ్ వార్షిక సభలో ఒక విచిత్ర దృశ్యము కనిపించెను. వివిధ దేశములలో వార్షిక సభను తిలకించేవారు పరస్పరం తమను తాము దర్శించుకోగలిగారు. దీని ద్వారా గత ధర్మమూర్తుల ఈ భవిష్యవాణి పూర్తి అయినది. **ఇన్నల్ ముమిన ఫీ జమానిన్ అల్‌ఖాయిము వహువ మినల్ మష్రిఖి లియరా అఖాహుల్లజీ ఫిల్ మగ్రిబి వకజా అల్లజీ ఫిల్ మగ్రిబి యరా అఖాహు అల్లజీ ఫిల్ మష్రిఖి.** (బహారుల్ అన్వార్ షేఖ్ ముహమ్మద్ బాఖిర్ అల్‌మజ్లిసి బాబ్ 27 పుట 441) అనగా ఇమామ్ మహ్దీ కాలములో ఒక విశ్వాసి తూర్పులో వున్నను అతడు పడమరలో వున్న తన సోదరుణ్ణి చూడగలడు. ఇలాగే పడమరలో వున్న వ్యక్తి తూర్పులో

వున్న తన సోదరుణ్ణి చూడగలడు.

ఇలాగే ఇట్లు కూడ చెప్పిరి. **యునాదీ మునాదిన్ మినస్సమాయి బిఇస్మిల్ మహ్దీ ఫయస్‌మవు మినల్ మష్‌రిఖి వమినల్ మ‌గ్రిబి హత్తా లా యబ్ఖా రాఖిదున్ ఇల్లస్‌తైఖజ** (అఖ్‌దుర్రి ఫిల్ అఖ్బారిల్ మున్తజిర్ అల్ ఫస్లుస్సాలిస్ పుట 171 ముద్రణ ఉర్దన్) అనగా మహ్దీ నామమున పిలిచేవాడు పిలుచును. అతని పిలుపు తూర్పు, పడమరలో ప్రతి వ్యక్తి వినును. తుదకు నిద్రిస్తున్న ప్రతి ఒక్కరు నిద్ర లేచును.

ఇంతేకాక ఈ సభ బైఅత్ ద్వారా మొత్తం ప్రపంచ ఆత్మలను ఐక్యత హారములో పొదుగుతున్నది. ఈ విషయము గురించి హ‌జ్రత్ షాహ్ రఫీవుద్దీన్ గారి భవిష్యవాణి ఇట్లు గలదు. ఇమామ్ మహ్దీ కాలములో బైఅత్ చేయబడుతున్నప్పుడు **హాజా ఖలీఫతుల్లాహిల్ మహ్దియ్యి ఫస్‌మవూ లహూ వఅతీవూ** అనగా ఈ మహ్దీ ఖలీఫతుల్లాహ్. అతనిని అంగీకరించండి. అతని విధేయత వహించండి. (ఖియామత్ నామ పుట 4) వార్షిక సభ సత్యము, వాగ్దత్త మసీహ్ విజయమునకు బైఅత్ దృశ్యము ఒక అద్భుత నిదర్శనము.

కావున వార్షిక సభ సయ్యద్నా హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సత్యము, అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతిలో ఒక పునాది రాయిగా గలదు. అనంతరం 1894వ సం॥లో అల్లాహ్ తఆలా తన అనుగ్రహముతో మాత్రమే ఇమామ్ మహ్దీ గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము సూర్య చంద్ర గ్రహణ సంకేతమును ప్రత్యక్షపరచెను. తద్వారా సయ్యద్నా హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు ఒక అద్వితీయ సంకేతముగా బహిర్గత పరచెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ భవిష్యవాణి ఆకాశ సాక్ష్యముగా సూర్యుని వలె మెరుస్తూ వారి సత్యమును నిరూపించెను. కాని ప్రజలు ఈ ఆకాశ సాక్ష్యముతో ప్రయోజనము పొందనప్పుడు గత దైవ గ్రంథముల భవిష్యవాణీల ఆధారంగా ఇమామ్ మహ్దీ కాలములో మమమ్మారి (ప్లేగు వ్యాధి) వ్యాపించవలసి వుండెను. 1898వ సం॥లో హుజూర్ అలైహిస్సలాం అల్లాహ్ తఆలాతో వార్త అందుకొని మహమ్మారి గురించి భవిష్యవాణి చేసిరి. ఈ భవిష్యవాణి గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో సైతం ప్రస్తావన గలదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దీని గురించి భవిష్యవాణి చేశారు. పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్నమల్ అధ్యాయపు సూక్తి 83లో ఇట్లు ప్రస్తావన గలదు.

”وَإِذَا وَقَعَ الْقَوْلُ
عَلَيْهِمْ أَخْرَجْنَا لَهُمْ دَابَّةً مِّنَ الْأَرْضِ
تُكَلِّمُهُمْ أَنَّ النَّاسَ كَانُوا بِآيَاتِنَا لَا
يُوقِنُونَ“

అనగా వారి నాశనపు భవిష్యత్ వాణి పూర్తి అయినపుడు మేము వారి కొరకు భూమి నుండి ఒక పురుగును పుట్టిం తుము. మానవులు మా సంకేతములను విశ్వసింప నందు వలన అది వారిని కాటేయును.

(అన్నమల్:83)

హదీసులో ఇట్లు వ్రాసి వున్నది. ఇమామ్ కాలమును గుర్తించు సంకేతము ఏమనగా అప్పుడు తీవ్ర మహమ్మారి వ్యాపించును. ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. ఇట్లనిరి. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కంటే ముందు రెండు రకాల మరణములు సంభవించును. అనగా ఎర్రటి మృత్యువు, తెల్లటి మృత్యువు. ఎర్రటి మృత్యువు అనగా యుద్ధములు. తెల్లటి మృత్యువు అనగా మహమ్మారి. ఇది ఎంత తీవ్రంగా ప్రబలుననగా ఏడుగురు వున్న గృహములో ఐదుగురు మరణింతురు. (బహారుల్ అన్వార్ పుట 156 ఇక్మాలుద్దీన్ ముద్రణ అల్‌హైదర్ అన్నజఫ్)

కావున ఈ భవిష్యవాణీల ఆధారంగా హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల సువార్తవాణి దర్పణంలో హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో భారత దేశములో భయంకరమైన మహమ్మారి ప్రబలినది. ఇందులో లక్షలాది మంది మృత్యువువాత పడ్డారు. కాని హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తఆలా ఇట్లు సమాచార మందించెను. నీ నాలుగు గోడల మధ్య వున్నవారు టీకా వేసుకోకున్నను మహమ్మారి నుండి రక్షించబడు దురు. అనంతరం అల్లాహ్ తఆలా ప్రపంచానికి ఒక మహిమ చూపెను. హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వంశములో లేదా వారి అలైహిస్సలాం అనుచరులలో ఒక్క వ్యక్తి కూడ మృతి చెందలేదు. దీనికి భిన్నంగా వారి విరోధులైన ఉలమాలు వారి అలైహిస్సలాంను అవమానపరిచేవారు అనేక మంది మహమ్మారి బారిన పడి మృతి చెందారు. హుజూర్ అలైహిస్సలాం మసీహ్, మహ్దీగా ప్రకటించుకొనిరి, వారి అలైహిస్సలాం భవిష్యవాణి ప్రకారము మహమ్మారి వ్యాపించినది, వారి అలైహిస్సలాం భవిష్యవాణి మేరకు వారి ప్రహారీలో వున్న వారందరు అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో సురక్షితంగా వుండిరి. ఈ సమయంలో తండోపతండంతండాలుగా ప్రజలు హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినట్లు ప్రపంచము సాక్ష్యముగా వున్నది. ఇలా మహమ్మారి కూడ వారి అలైహిస్సలాం అద్భుత ప్రగతికి ఒక సంకేతముగా నిలిచెను.

గౌ॥ శ్రోతలారా! హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకరమైన హయాంలో వారు అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రగతి కొరకు చేసిన భవిష్యవాణీలలో ఒకటి అహ్మదియ్యహ్ ఖిలాఫత్ గురించి గలదు. దీనిని ప్రస్తావిస్తు హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం అల్ వసియ్యత్ పుస్తకములో ఇట్లనిరి.

“మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది, అది ప్రళయ దినము వరకు ఉంటుంది. అయితే నేను వెళ్ళనంతవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉంటుంది. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను, నీ అనుయాయులు గల ఈ సంఘానికి ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెల్పినాడు.” (అల్ వసియ్యత్:పుట 8)

దీని ప్రకారము 1908 మే 27వ తేదీన అహ్మదియ్యహ్ జమాఅత్‌లో ఖిలాఫత్ (ఉత్తరాధికాదిత్వము) ప్రారంభమై ఇప్పటికి 113 సంవత్సరములు గడుస్తున్నవి. అహ్మదియ్యహ్ జమాఅత్ ఖిలాఫత్ ద్వారా ఎంత వేగంగా అభివృద్ధి చెందినదనగా ప్రపంచములో మరెక్కడ ఇందుకు ఉదాహరణ లభించదని ప్రజలు సాక్షులుగా వున్నారు.

అహ్మదియ్యత్ ఖాదియాన్ నుండి బయలు దేరి నేడు ప్రపంచ పటములోని 213 దేశములలో వ్యాపించినది. ఈ విషయమును హ‌జ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వార్షిక సభ ఇంగ్లాండ్ 2019లో ప్రసంగించిన సందర్భంగా జమాఅత్ ప్రగతిని ప్రస్తావిస్తు తెలియజేశారు. 2018-2019 వరకు అహ్మదియ్యహ్ జమాఅత్ ప్రపంచములోని 213 దేశములలో వ్యాపించినది. హుజూర్ వివరిస్తు ఇట్లు తెలిపారు. ఇప్పటి వరకు యు.ఎన్.ఓ.లో 195 దేశములు ప్రాతినిథ్యము వహిస్తున్నాయి. ఇవి కాక ఇంకా కొన్ని దేశములు వున్నాయి. కాని వాటికి యు.ఎన్.ఓ.లో ప్రాతినిథ్యము లేదు. అయినను అవి ఒక దేశముగా తమ ఉనికిని కొనసాగిస్తున్నాయి. ఇంకా హుజూర్ ఇట్లనిరి. 1984వ సం॥ నుండి ఇప్పటి వరకు 121 దేశములలో జమాఅత్ వ్యాపించినది. ఈ రకంగా 1889 వ సం॥ నుండి 1984వ సం॥ వరకు కేవలం 92 దేశములలో జమాఅత్ వ్యాపించగా ప్రస్థానము తర్వాత కేవలం 37 సం॥లలో 121 దేశములలో జమాఅత్ స్థిరంగా ఏర్పడినది. కావున హ‌జ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాంనకు అల్లాహ్ తఆలా అందించిన విజయ భవిష్యవాణీలు సత్యమైనవని, అవి నిర్ణీత సమయములో పూర్తి అయినవని,

వారి సత్యమునకు ఇవి ప్రకాశిస్తున్న సంకేతములని ఈ అఖండ విజయము స్పష్టము చేస్తున్నది.

దీనికి తోడు హుజూరె అన్వర్ తాజా అనగా 2021వ సం॥ వార్షిక సభ సందర్భమున ఒక్క సంవత్సరంలో జమాఅత్‌కు లభించిన ఆశ్చర్యకర ప్రగతి వివరములను తెలియజేశారు. అది వారి అలైహిస్సలాం సత్యము, అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ సత్యమునకు గట్టి సాక్ష్యముగా నిలిచెను. మన ఇమామ్ మహ్దీ అవతరణ గురించి, వారి విజయము గురించి మన నాయకులు, ఆదర్శమూర్తులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన భవిష్యవాణీలు కూడ నిజమేనని ఈ విజయము ద్వారా తెలుస్తుంది.

హుజూర్ అఖ్దస్ కేవలం ఒక్క సంవత్సరంలోని అభివృద్ధిని ప్రస్తావిస్తు ఇట్లనిరి. ఒక్క సంవత్సరంలో 403 క్రొత్త జమాఅత్‌లు స్థాపించబడినవి. 829 చోట్ల మొదటి సారి జమాఅత్ ప్రారంభమైనది. 211 మస్జిదులు నిర్మించబడినవి. 92 దేశములలో 384 పుస్తకములు, లీఫ్ లెటస్ 39 భాషలలో ముద్రించబడినవి. 129 నూతన ప్రచార కేంద్రములు స్థాపించబడినవి. ప్రపంచములోని 102 దేశములలో జమాఅత్ వ్యాసములు ప్రచురించబడినవి. 90 దేశముల గ్రంథాలయములలో పుస్తకములు పెట్టించబడినవి. 1970 పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి. 103 దేశములలో 69 లక్షల కంటే అధిక లీఫ్‌లెట్స్ పంచి పెట్టబడినవి.

అల్‌హందులిల్లాహ్! ప్రస్తుతం ఎమ్.టి.ఏ. 8 చానళ్లు ప్రసారమగుతున్నవి. 24 గంటలు ప్రపంచములోని 17 భాషలలో ఇస్లామ్ కార్యక్రమాలు ప్రసారమగుతున్నవి. వీటి ద్వారా లక్షల మంది ప్రయోజనము పొందుతున్నారు.

27 రేడియో స్టేషన్లు నడుస్తున్నవి. పుస్తక శిబిరములను 22 లక్షల మంది సద్వినియోగం చేసుకున్నారు. హ్యూమేనిటి ఫస్ట్ ద్వారా 345 వైద్య శిబిరములు నిర్వహించబడినవి.

75 వేల కంటే అధిక వాఖిఫీన్ అనగా జీవితము సమర్పించు బాల బాలికలతో కూడిన ఆధ్యాత్మిక సైన్యము సిద్ధమగుతుంది.

సుమారు (3000) మూడు వేల వాటర్ పంప్ సెట్లు ఏర్పాటు చేయబడెను.

కేవలం 2020-21 సం॥లో 1,21,179 క్రొత్త బైఅత్‌లు అయినవి. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

చివరలో అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రగతి గురించి ప్రత్యేకంగా ఖాదియాన్ దారుల్ అమాన్ అభివృద్ధి గురించి సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం గొప్ప భవిష్యవాణీలను కూడ నేను ప్రస్తావించదలచితిని. ఇది ఐదవ ఖిలాఫత్ శుభకర కాలములో ఎంతో ఉన్నత రీతిలో పూర్తి అయినది. ఫల్‌హందులిల్లాహ్ అలా జాలిక్.

హజ్రత్ అఖ్దస్ మసీహ్, మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు భవిష్యవాణి చేసిరి.

"ఖాదియాన్ సూర్యుని వలె ప్రకాశించి, ఇదొక సత్యవంతుని స్థలమని నిరూపించు రోజు ఒకప్పుడు తప్పక వచ్చును."

(దాఫివుల్ బలా-రూహాని ఖజాయిన్ సంపుటి 18)

ఖాదియాన్ ఈ అభివృద్ధి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభకర కాలము నుండి నాలుగవ ఖిలాఫత్ కాలము వరకు క్రమంగా జరిగినది. అనంతరం ఐదవ ఖిలాఫత్ పవిత్ర కాలములో గొప్ప విప్లవాత్మక అభివృద్ధి మొదలైనది.

ఖాదియాన్ ప్రచారము ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షంగా ప్రపంచ నలుమూలలో ఉర్దు, అరబి, ఆంగ్ల ప్రసారాల ద్వారా జరుగుతుంది.

ఖాదియాన్‌లో శరవేగంగా అహ్మదీ జనాభా పెరుగుతుంది.

ఖాదియాన్‌లో చాలా అందమైన భవనములు నిర్మించబడుతున్నవి. వీటిలో కేంద్ర మస్జిదుల నిర్మాణము, విశాలత, ఇతర వీధులలో మస్జిదుల నిర్మాణము, మినారతుల్ మసీహ్ అలంకరణ, దారుల్ మసీహ్ మరమ్మతు, బహెష్తి మఖ్‌బరాహ్‌లో ద్వితీయ శక్తి బహిర్గతమైన ప్రాంత అలంకరణ, స్మారకం, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సమాధి చుట్టు క్రొత్తగా నిర్మించిన ప్రహరీ గోడ. దీని నిర్మాణ సందర్భమున ఖాదియాన్ జమాఅత్ సభ్యులకు కాపలా విధులు నిర్వహించే గొప్ప అనుగ్రహము లభించినది. జామిఅహ్ అహ్మదియ్యాహ్ నిర్మాణము. కార్యాలయము నిర్మాణము. నూరుద్దీన్ గ్రంథాలయ గొప్ప సముదాయము. గెస్ట్ హౌజ్‌ల నిర్మాణము. లజ్నా ఇమాఇల్లాహ్ భారత్ కార్యాలయ నిర్మాణము. నూర్ ఆసుపత్రి గొప్ప భవన నిర్మాణము. ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్. పాత పాఠశాలలో సదర్ అన్జుమన్ అహ్మదియ్యాహ్ కార్యాలయముల నిర్మాణముతో పాటు గౌరవప్రదమైన సెటింగ్ మరియు అలంకరణ.

అల్‌హందులిల్లాహ్! నేడు ఖాదియాన్ గతము కంటే అధిక రీతిలో ప్రపంచ ఆకర్షణ కేంద్రంగా నిలిచినది. ఇదంతా ఖిలాఫత్ గొప్ప అనుగ్రహము. ఖాదియాన్ హక్కులు చెల్లించుటకు, తమ తమ బాధ్యతలను నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ అమీరుల్ ముమినీన్ అయ్యిదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మీలో ప్రతి ఒక్కరి బాధ్యత ఏమనగా .... తన సంపూర్ణ ప్రగతి, అభివృద్ధికి మూలము ఖిలాఫత్ తో ముడిపడు వుండుటలోనే గలదని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. తమను తాము ఇమామ్‌తో జోడించుకొని వున్న వ్యక్తి మాత్రమే జమాఅత్‌కు ప్రయోజనము కలిగించగలడు. తమను తాము ఖిలాఫత్‌తో జోడించుకొని వుండని వ్యక్తి ప్రపంచ విద్యలు ఎన్నిటిలో ఆరితేరినను అతని స్థాయి శూన్యమే. మీ తెలివి తేటలు, ప్రణాళికలు ఖిలాఫత్ ఆధ్వర్యములో వున్నంత వరకు, తమను తాము ఇమామ్ విధేయులుగా వుంచుకొన్నంత వరకు, అతని సంజ్ఞల ప్రకారము నడుచుకొన్నంత వరకు అల్లాహ్ తఆలా సహాయ, సహకారము మీకు అందుతుండును."

(అల్ ఫజల్ దిన పత్రిక 30 మే 2003 పుట 2, బదర్ 18-25 డిసంబర్ 2008)

గౌ॥ శ్రోతలారా! చివరలో నేను గొప్ప ప్రగతి గురించి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలతో పాటు కొన్ని విశ్వాసభరిత సంఘటనలను కూడ ప్రస్తావించదలచితిని. గత రెండు సంవత్సరముల నుండి ప్రపంచము భయంకరమైన ప్రపంచ వ్యాప్త కరోనా మహమ్మారి వలన ప్రతి విభాగము అతలాకుతలమైనది. దీనికి తలవంచని శాఖ అంటు ఏది లేదు. ప్రతి చోట కష్టము, ఆపదలు దర్శనమిస్తున్నాయి. అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్యాహ్ జమాఅత్ ప్రతి మైదానములో ప్రగతిపథాన నడుస్తుంది. హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యిదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ద్వారా ప్రవేశపెట్టిన అహ్మదియ్యాహ్ జమాఅత్ అభివృద్ధి నివేదికయే అల్లాహ్ తఆలా జమాఅత్‌కు అన్ని విభాగాలలో అభివృద్ధి అందిస్తున్నాడని నిరూపిస్తుంది. జమాఅత్ సభ్యులలో శుభము కలుగుతుంది. జమాఅత్ ధనములో శుభము కలుగుతుంది. అహ్మదియ్యాహ్ ఖిలాఫత్ ఆధ్వర్యములో అంతర్జాతీయ అహ్మదియ్యాహ్ జమాఅత్ రోజు రోజుకు ప్రపంచములోని ప్రతి చోట అభివృద్ధి ఢంకా మోగిస్తుంది.

చివరిలో నేను హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాస భరిత పంక్తిని ప్రవేశపెట్టి నా ఉపన్యాసమును ముగిస్తాను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నూతన భూమి, క్రొత్త ఆకాశము వుండును. సత్యపు సూర్యుడు పడమర నుండి ఉదయించే రోజులు దగ్గరలోనే వున్నాయి. ఐరోపాకు నిజమైన దేవుని గురించి తెలియును. అనంతరం పశ్చాత్తాప ద్వారము మూసివేయబడును. ఎందుకనగా ప్రవేశించువారు చాలా శ్రమటోడ్చి ప్రవేశింతురు. స్వభావరీత్యా హృదయ ద్వారములు మూసుకున్న వారు, కాంతిని కాక అంధకారమును

ప్రేమించు వారు మాత్రమే మిగిలిపోవుదురు. ఇస్లాం తప్ప ఇతర పక్షములన్ని నాశనమైపోవును. ఇతరత్రా దాదులన్ని నిష్ఫలమై పోవును. ఒక్క ఇస్లాం ఆకాశ దాడి తప్ప. ఎందుకనగా అది దాజ్జాలి శక్తిని ముక్కలు ముక్కలు చేయనిదే చల్లబడదు. అరణ్యవాసులు, ఎలాంటి విద్యలు లేని నిరక్షరాస్యులు సైతం తమలో భావించు, గ్రహించుకునే నిజమైన దైవ ఏకత్వము అన్ని దేశాలలో వ్యాపించు రోజులు సమీపములోనే వున్నాయి. ఆ రోజు కృత్రిమ పరిహారము మిగలదు, కృత్రిమమైన దేవుడు వుండడు. దేవుని ఒక్క హస్తము అవిశ్వాస ప్రణాళికలన్నిటిని సర్వనాశనం చేయును. కాని ఇదంతా ఏదేని ఖడ్గము లేదా తుపాకీతో కాక సత్యస్వభాము గల ఆత్మలకు జ్యోతి ప్రసాదించడంతో జరుగును. నేను చెప్తున్న ఈ విషయములు అప్పుడు అర్ధమగును.'

(తబ్లీఘె రిసాలత్ సంపుటి 6 పుట 8)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా నాకు పదే పదే ఇట్లు వార్తనందించెను. అతడు నాకు చాలా వైభవము ప్రసాదించును, నా పట్ల అభిమానము ప్రజల హృదయములలో నాటును, నా సంస్థను ప్రపంచమంతటా వ్యాపింపజేయును, వర్గములన్నిటిపై నా వర్గమునకు విజయము ప్రసాదించును. నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఉత్తమ ప్రతిభ పొంది తమ సత్య కాంతితో, తమ నిదర్శనములతో, సంకేతముల ఆధారంగా అందరిని మౌనము దాల్చే విధంగా చేయుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి దాహము తీర్చుకొనును. ఈ సంస్థ వేగంగా పెరుగును, వ్యాపించును, తుదకు మొత్తం ప్రపంచమును ఆవహించుకొనును. మధ్యలో చాలా ఆకంటకములు కలుగును, ఆపదలు సంభవించును. కాని దేవుడు అన్నిటిని మధ్యలో నుండి తొలగించును, తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ నన్ను సంబోధిస్తు ఇట్లనెను. నేను నీకు శుభము తర్వాత శుభము ఎంతగా అందింతుననగా చక్రవర్తులు నీ వస్త్రముల ద్వారా శుభము అన్వేషింతురు." (తజల్లియాతె ఇలాహియ్యాహ్ – రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 408-410)

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఓ సర్వ జనులారా! భూమ్యాకాశములను సృష్టించిన దేవుని భవిష్యవాణి ఇది. అతడు తన ఈ జమాఅత్‌ను అన్ని దేశములలో వ్యాపింపజేయును. నిదర్శనములు, సంకేతముల ఆధారంగా అందరిపై వారికి విజయము నొసంగును. ప్రపంచములో ఈ ఒక్క ధర్మము మాత్రమే గౌరవముతో గుర్తించబడు రోజులు సమీపములో వచ్చును. అల్లాహ్ తఆలా ఈ ధర్మము, సంస్థలో మహా గొప్ప స్థాయి, మహిమాన్విత శుభములు కలిగించును. ఈ సంస్థను అంతమొందించుటకు ఆలోచిస్తున్న ప్రతి ఒక్కరిని అల్లాహ్ అసఫలము చేయును. ఈ విజయము శాశ్వతంగా అనగా ప్రయళ దినము వరకు కొనసాగును."

(తజ్కిరతుష్షహాదతైన్-రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 66-67)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

"అల్లాహ్ ఆజ్ఞలు, వివేకములు రెండు రకాలలో గలవు. కొన్ని శాశ్వతమైనవి, అవి సదా వుండును. కొన్ని సాధారణ, కొంత కాలము వరకు అవతరించును. వాస్తవానికి వీటిలో కొంత స్థిరత్వ స్వభావము వుండును. కనుక అవి అవతరించవలసిన అవసరముండును. ఉదాహరణకు ప్రయాణములో ప్రార్ధన. ఉపవాసము గురించి ఆదేశములు. స్త్రీ బయటికి వెళ్ళినప్పుడు ముసుగు ధరించి వెళ్ళును. కాని ఇంట్లో ముసుగు ధరించి తిరగవలసిన అవసరముండదు. ఇదే విధముగా బైబిల్ పాత, క్రొత్త నిబంధన ఆదేశములు పరిమిత కాలమునకు, ఆ కాలపు అవసరాలకు చెందినవి. ఆహజ్రత్ సల్లం పరిచయం చేసిన గ్రంథము శాశ్వత, సదా కాలమునకు చెందిన శాసనము. అందుకే ఇందులో ప్రస్తావించబడిన విషయములు సంపూర్ణ, పరిపూర్ణమైనవి. పవిత్ర ఖుర్ఆన్ శాశ్వత చట్టము. శాశ్వతమైన సదా చట్టములు కానందున పవిత్ర ఖుర్ఆన్ రాకున్నను బైబిల్ పాత, క్రొత్త నిబంధన రద్దు చేయబడేవి." (అల్ హకమ్ 30 ఏప్రిల్ 1903)

(7వ పేజి తరువాత) కావున మీరు ఈ గర్భమును తొలగించుకోండని వైద్యులు చెప్పిరి. ఆ చీఫ్ గారిట్లు బదులిచ్చిరి. ఎన్నటికి అలా చేయను. నా భార్యకు ఎలాంటి నష్టము కలుగదు, నా పాపకు కూడ ఎటువంటి నష్టము వాటిల్లదని నాకు ఇమామ్ అహ్మదియ్యాహ్ జమాఅత్ ఉత్తరము వచ్చినది. అనతంరం అల్లాహ్ తఆలా వారికి చాలా అందమైన, ఆరోగ్యవంతమైన బాలుణ్ణి ప్రసాదించెను. వారి భార్య కూడ మంచి ఆరోగ్యముతో వుండిరి. దుఆ ఆమోదపు ఈ సంఘటనను చూసి వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె పవిత్ర హస్తమున బైఅత్ చేసిరి.

غیر ممکن کو یہ ممکن میں بدل دیتی ہے
اے مرے فلسفیو ! زور دعا دیکھو تو

అసాధ్యమును సుసాధ్యము చేయును ఈ దుఆ
ఓ నా తత్వజ్ఞానులారా! దుఆ శక్తిని చూడండి

చివరలో నేను మన ప్రియతమ ఇమామ్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి దుఆ ఆమోద సంఘటనను ప్రస్తావించెదను. హుజూర్ 2004 సం॥లో ఘానాలో పర్యటించిరి. అప్పుడు ఒక సందర్భమున ప్రయాణములో వుండగా ఘానా భూభాగంలో చమురు వెలువడునని ఘానాకు శుభవార్త అందించిరి. కనుక 2008వ సం॥లో హుజూరె అన్వర్ ఖిలాఫత్ జూబ్లీ వేడుకలలో భాగంగా మరల ఘానాలో పర్యటించినప్పుడు ఘానా జాతీయ అధ్యక్షుడు భేటీలో హుజూర్‌తో ఇట్లనిరి. మా దేశము కొరకు మీ దుఆలు ఆమోదించబడు తున్నాయి. ఘానా భూభాగంలో చమురు వున్నది, ఇక్కడ చమురు వెలువడునని హుజూర్ గత పర్యటనలో చెప్పివుంటిరి. హుజూర్ గారి ఈ దుఆ ఎంతో గొప్పగా పూర్తి అయినది. గత సంవత్సరం ఘానాలో చమురు వెలువడినది. ఈ విషయమును ఘానాలోని ప్రఖ్యాత జాతీయ పత్రిక Daily Graphic తన 17 ఏప్రిల్ 2008వ సంచికలో మొదటి పుటలో హుజూరె అన్వర్ మరియు ఘానా అధ్యక్షుని భేటి నివేదికను ప్రచురిస్తు ఇట్లు వ్రాసెను. ఖలీఫతుల్ మసీహ్ తమ ఘానా పర్యటన 2004 సందర్భమున ఘానా నుండి చమురు వెలువడునని చాలా గట్టి నమ్మకముతో చెప్పియుంటిరి. ఇదే నమ్మకము గత సంవత్సరం పూర్తి అయినది. ఘానా భూభాగంలో చమురు వెలువడినది.

(దిన పత్రిక అల్ ఫజల్ దుఆ సంచిక 28 డిసంబర్ 2015)

గౌ॥ సభికులారా! నేను సమయ భావము వలన ఉదాహరణగా దుఆ ఆమోదపు కొన్ని సంఘటనలను మాత్రమే ప్రస్తావించాను. వాస్తవానికి ఈ అంశము గురించి అనన్య విశ్వాసభరిత సంఘటనలు వున్నాయి. వాటితో ఒక పెద్ద పుస్తకము రచించవచ్చును. కావున దుఆ ఆమోద సంఘటనలు వైభవోపేతుడైన దేవుని ఉనికికి ప్రత్యక్ష సాక్ష్యములగును. దీనిని పొందుటకు నిష్కాపరత, పవిత్రత, నిరాడంబరత, వినయము చాలా అవసరము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

ఆ పవిత్రునితో మనసు పెట్టుకున్న వ్యక్తి
తనను పవిత్రునిగా మార్చుకున్నప్పుడే అతనిని పొందును.
మట్టిలో కలిసిన వానికే దేవుడు లభించును.
ఓ పరీక్షించువాడా ఈ ఉపాయమును కూడ పరీక్షించి చూడు.

ఇలాగే వారు అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

"మేము దుఆ ద్వారా ముందస్తుగానే అల్లాహ్ తఆలాతో తెలుసుకుంటాము. ఎంతగా నమ్మకము పెరిగి పోయినదనగా మేము దేవుణ్ణి వీక్షించెదము......ఈ దుఆ ద్వారనే దేవుడు గుర్తింపబడుతాడు, వేలాది తెరల వెనుక వున్న ఆ వైభవోపేతుడైన దేవుని ఉనికి గురించి తెలుస్తుంది."

(అయ్యాముస్సులహ్: పుట 9-10)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర. పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారి (అ) కి ఉన్నటు వంటి అభిమానం మరియు పవిత్ర ఖుర్ఆన్‌కు అందించిన సేవ.

అతా ఇలాహి అహసన్ ఘోరి, నాజిం తామీరాత్ సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

గౌరవనీయులైన సభాధ్యక్షులు, సభకు విచ్చేసిన శ్రోతలందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. నేటి ఈ శుభప్రదమైన సమావేశంలో ఈ భవిధీయుడు " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్ర. పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారి (అ) కి ఉన్నటు వంటి అభిమానం మరియు పవిత్ర ఖుర్ఆన్‌కు అందించిన సేవ" అనే శీర్షికపై ఉపన్యసించుటకు మీ ముందు నిలబడ్డాడు.

ధార్మిక చరిత్రలోని 19 వశతాబ్దపు మధ్య చివరి కాలం మరియు 20 శతాబ్దపు ప్రారంభకాలంనకు చాలా ప్రాముఖ్యత గలదు. ఈ కాలంలో భారతదేశ ఉపఖండంలో ఒకవైపు ప్రముఖ మతాల మధ్యలో ఎంతో తీవ్రముగా, పూర్తి కంకణ కట్టుతో సిద్ధాంతపరమైన యుద్ధం జరుగుతుండగా మరోవైపు విజ్ఞాన పరిశోధనలు మరియు నూతన ఒరవడిని అలవర్చుకున్న సాంప్రదాయాల వలన మత ప్రాతిపదికలు మరియు జీవన విధానాలు చాలా వేగంగా పరివర్తనం చెందసాగాయి. ఒకవైపు క్రైస్తవం, బ్రహ్మ సమాజ్, ఆర్యసమాజ్‌లు ఇస్లాంపై దండయాత్రలు చేయుచుండగా మరోవైపు ముసల్మానులు ఏ పరిస్థితులలో ఉన్నారనగా వారి అసంఖ్యాకమైన ఉలమాలు ఈ బాహ్య దండయాత్రలు తమకు పట్టవన్నట్లుగా, అంతర్గత కలహాలు, వర్గవిబేధాల తగాదలే తమకు మోక్షాన్ని చేకూర్చుతాయని భావించి కూర్చిండి పోయారు. వారి దృష్టిలో ఇస్లాంధర్మపు నలు అంచులలో ముసల్మానులు అంతర్గత అలలకు చిక్కి కొట్టుకొనుచూ ముక్కలు ముక్కలు కావడం మరియు రక్తాను ప్రవహింపజేయడంమే జిహాద్‌గా పేరుపొందెను. ఒకరి జుట్టు ఒకరు పట్టుకున్న ఈ వర్గీయులే గాకుండా మరోవైపు పేరుగాంచిన ఉలమాలు నిఖాహ్, ఫాతిహ ఖానియాంల మిఠాయిలు, యూసుఫ్ జులైఖా మరియు మలక సబా కథలను, స్వర్గపు అందచందాల వర్ణణలు, వాగ్దానాలతో గ్రామీణ ప్రాంతాల ముసల్మానుల హృదయాలను రంగుల వల్లికలతో మైమరిపించసాగారు. ఇస్లాం, పవిత్ర ఖుర్ఆన్ ఏ మవుతున్నాయి? మన ప్రియతమ నాయకుడు, దైవసన్నిహితులు హజ్రత్ ముహమ్మద్ అరబీ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలాంటి దుర్మార్గపు, నిసిగ్గు దాడులు చేస్తున్నారు అనే అంశాలను గూరి వారి జిన్నాతులకు కూడ సమాచారం లేదు. కేవలం కల్పిత కథనాలను విస్తరింపజేయుటలోనే వారు ఎల్లప్పుడు మునిగి పోయేవారు.

ఇస్లాం కొరకు చింతించు, ఆందోళన చెందు, బాధించు ఆ కాలంలో అహ్మదియ్యత్ తేజస్సు ప్రకాశించింది. ఖాదియాన్‌కు చెందిన ఈ పవిత్రమైన నగరంలో ఆ కాలంలో ఒక పట్టుదల మరియు వైభవోపేతుడైన సంస్కర్త జన్మించారు. వారు ఇంత చిన్న మరియు విజ్ఞాన రహిత ఈ పరిసరల్లలో తమ జీవితపు 40 వసంతాలను తమ పూర్వికుల ఒక కోటిలో లేదా చిన్నపాటి మస్జిద్‌లోని ఒక మూలకు మౌనంగా, చింతనతో, ఆందోళన, ఆలోచన మరియు అధ్యాయణాలతో గడిపారు. తన ఆధ్యాత్మికత వలన 1300ల సంవత్సరాల పూర్వం ప్రపంచమంత ఎంతో వైభవముగా ప్రకాశించినట్టి ఇస్లాం యొక్క తేజోవంతమైన ముఖానికి నేడు దుమ్ముతూళి పట్టిపోవడాన్ని వారు చూశారు. ఫలితముగా వారి మనస్సులో కల్గిన బాధ ఎగిరి ఎగిరి పడుతూ బయటికి వెళ్ళుటకు మార్గంను అన్వేషించసాగింది. కాని వారు ఆ బాధను మనస్సులోనే దాచుకున్నారు. అలా వారి ఆ బాధమొత్తం ఒక రూపాన్ని దాల్చుకొని లావా వలే మారిపోయింది. అదే విధముగా కాగితపు లక్షణంపై విస్తరించి చివరిగా బరాహీనే అహ్మదియ్యగా రూపాన్ని పొందింది.

బరాహీనే అహ్మదియ్య అనగా ఏమిటి?. ఇస్రాఫీల్ దేవదూత శంఖం. అది ధార్మిక ప్రపంచాన్ని కదిలించింది. భారతదేశపు నలుమూలలో చాలా కాలం నుండి నిద్రలో మునిగిన ముసల్మానులు మేల్కొవడం ప్రారంభించారు. ముహమ్మద్ (స) తోటలో పూలు విరబూస్తున్నాయనే సంభాషణలు చేసుకోసాగారు. బరాహీనే అహ్మదియ్య ప్రచురించడం వలన ముసల్మానులందరు హర్షంను వ్యక్తపరిచారు. పండుగ చేసుకోసాగారు. నలువైపుల నుండి ప్రశంసలు, ఆశిర్వాదాలు పంపసాగారు. గత 13 శతబ్దాలలో బరాహీనే అహ్మదియ్య రచయిత ఇస్లాంకు చేసిన సేవలు మరెవ్వరు కూడ చేయలేదని వ్రాసారు. మరొకరు దేవుని కొరకు మీరు మసీహ్‌గా అవతరించుమని దుఆలు ఇచ్చారు. మొత్తానికి బరాహీనే అహ్మదియ్య ఖుర్ఆన్ ఆధారాలతో కూడిన ఒక ఇస్లామీయ ఇన్సైక్లోపీడియాగా నిలిచింది. ముస్లిం విజ్ఞావేత్తలలో చాలా ఆధారణను సంపాదించుకున్నది. అదే సమయంలో ఇస్లాం శత్రువుల ఇళ్ళలో శోకాన్ని మిగిలించిది.

శ్రోతలారా! వీరు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు చేసిన భవిష్యవాణిలో పేర్కొనబడిన ఫారిస్ వ్యక్తియే. అనగా లౌకానల్ ఈమాను ఇందస్సురయ్యా లనాలహు రిజాలున్ అవ్ రజులున్ మిన్ హావులాయి. (బుఖారికితాబు తఫ్సీరు, జుమా అధ్యాయం, ముస్లిం)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: "ప్రళయకాలంలో పవిత్ర ఖుర్ఆన్ (బోధనలు) భూమండలంపై నుండి పైకి తీసుకోబడును. ఖుర్ఆన్ విజ్ఞానం కనుమరుగైపోవును. మూర్ఖత్వం విస్తరించును. విశ్వాస ఉత్సాహం, మాధుర్యం మనస్సులో నుండి మాయమైపోవును. మరల ఆ అహదీస్‌లలో మరొక హదీస్ కూడ గలదు. అనగా విశ్వాసం కృతీక నక్షత్రం వరకు చేరుకున్నా కూడ అనగా ఈ భూమండలం పై నుండి నామరూపాలు లేకుండా పోయినా కూడ ఫారసీయులకు చెందిన ఒక వ్యక్తి తమ చేతిని చాపి దానిని కృతీకా నక్షత్రము నుండి తిరిగి తీసుకవచ్చును. కావున ఈ హదీస్ ద్వారా స్పష్టముగా తెలియున దేమనగా ఇతర హదీస్‌లలో పొగవలే పేర్కొనబడిన మూర్ఖత్వం, అవిశ్వాసం, అన్యాయం ఎప్పుడైతే ఈ ప్రపంచంలో విస్తరించునో, అప్పుడే నిజమైన విశ్వాసం ఆకాశాన్ని అంటుకున్నటుగా కనుమరుగైపోవును. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ ఒకవిధముగా అల్లాహ్ తాలా వైపు ఎత్తుకోబడినట్లుగా వదిలివేయబడును. అని అర్థం చేసుకోవచ్చును. "

(ఇజాలే అవ్‌హాం, రుహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 455)

మరల ఇలా తెలిపారు: " ఈ పరిస్థితులు నెలకొన్నప్పుడు ఫారసీయులకు చెందిన ఒక వ్యక్తి ముందుకు వచ్చి అతడు ధర్మమును నూతనముగా స్థాపించును, అదే విధముగా ధర్మము, పవిత్ర ఖుర్ఆన్ బోధనలను క్రొత్తగా ప్రారంభించును. పవిత్ర ఖుర్ఆన్ వైభవాన్ని, మరిచిపోయిన మార్గదర్శకాలను, కృతీకా నక్షత్రముపై ఉన్నటు వంటి విశ్వాసాన్ని మరల ఈ ప్రపంచంలో వ్యాపింపజేయును. "

ఒక ఇస్లాం సేవకుడిగా తన అవతరణ ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" మట్టిలో మరుగుపడిన ఖజానాలను ప్రపంచం ముందు బహిర్గతం చేయుటకు,అమూల్యమైన వజ్రవైడుర్యాలపై ఆపాదించబడిన అపవిత్ర ఆరోపణల బురదనుండి వాటిని శుభ్రముచేసి, పవిత్రముగా మర్చుటకు అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేశాడు. ప్రతీ నీచమైన ఆరోపణలను, అపనిందలను దూరం చేసి పవిత్రముగా మల్చుటకు నేడు దేవుడు ఎంతో పౌరుషంతో ఉన్నాడు. "(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 38, 2003)

అల్లాహ్ తాలా నుండి అనుగ్రహించబడిన ఖుర్ఆన్ వాస్తవాలు, విజ్ఞతల ద్వారా ఒకవైపు వారు ఇతర మతాల సిద్ధాంతాలు మసీహ్ ప్రాణాలతో

ఉండడం, త్రిఏక సిద్ధాంతం, దైవకుమారుడు మసీహ్, పాప పరిహారం, పునర్జన్మ, ప్రాచిన ఆత్మలు మరియు పదార్థాలు వంటి వాటిని ఖండించారు. మరోవైపు ముసల్మానుల తప్పుడు సిద్ధాంతాలను సంస్కరిస్తూ మసీహ్ మరణం, ప్రవక్తుత్వ కొనసాగింపు, ప్రవక్తల గౌరవం. మసీహ్ అవతరణ వంటి ఆంశాలను పవిత్ర ఖుర్ఆన్ ఆధారాలతో వివరించారు. అదే విధముగా ముసల్మానులలో వ్యాపించిపోయినా దురాచారములను కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా ధర్మకర్తగా, న్యాయాధికారిగా అంతమొందించారు. అల్లాహ్ తాలా వారికి పవిత్ర ఖుర్ఆన్‌కు ప్రతి రూపంగా అనర్గళమైన, స్పష్టమైన అరబి బాషను నేర్పించాడు. ఫలితముగా వారు సుమారు 20 వరకు అరబి రచనలు చేశారు. ఆయా రచనలలో "ఏజాజుల్ మసీహ్" కూడ ఒకటి. ఈ పుస్తకంలో వారు (అ) ఫాతిహా అధ్యాయపు విశ్లేషణను పేర్కొన్నారు. హుజూర్ అలైహిస్సలాం ఈ విశ్లేషణను గూర్చి దైవవాణి ఆదేశము మేరకు ఈ విధముగా తెలిపారు:

"ఒకవేళ వ్యతిరేక పండితులు మరియు అధికారులు, ధర్మశాస్త్ర నిపుణులు మరియు వారి తండ్రులు, కుమారులు అందరు ఏకాభిప్రాయాన్ని కుదుర్చుకొని ఇలాంటి విశ్లేషణనకు ఉదాహరణను తీసుకరావడానికి ప్రయత్నించిన కూడ వారు ఎన్నడు తీసుకరాలేరు. " (ఏజాజ్‌యే మసీహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 56, భావరీత్యా).

ఇంత వైభవోపేతమైన భవిష్యవాణిను ప్రకారం అరబ్ మరియు అరబ్బేతరులకు చెందిన ఏ పండితుడు, ఏ మేధావి అందుకు సమానముగా గ్రంథాన్ని రచించుటకు సహసించలేదు. వారు (అ) తమ 80కిపైగా పుస్తకాలలో ఖుర్ఆన్ కరీం యొక్క వాస్తవాలను, మహత్యములను, అద్భుతాలను, అంతర్గత ఆంశాలను గూర్చి ప్రస్తావించుతూ వచ్చారు. ఆయా ఆంశాల ఇతరుల ఏ ఒక్కరి విశ్లేషణలో మనకు కనిపించవు.

మరల వారు ఇలా తెలిపారు: నేను ఇంతకు ముందుకూడ వ్రాసాను. పవిత్ర ఖుర్ఆన్ యొక్క మహత్యములలో అధికభాగం దైవవాణుల ద్వారా నాకు తెలియజేయబడేవి. ఎలాంటి విశ్లేషణలలో కూడ వాటిని గూర్చిన ప్రస్తవనయే పేర్కొనబడలేదు. ఉదా॥ ఈ భవదీయుడికి తెలియజేయడమైన ఒక ఆంశంమేమనగా, ఆదం (అ) నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు గడిచినటు వంటి కాలం మొత్తం అల్ అసర్ అధ్యాయపు పదాల సంఖ్యను కూడినచో చంద్రుని లెక్కల ప్రకారం చంద్ర కాలం ప్రకారంగా నాకు తెలుపబడింది. అనగా 4740 సంవత్సరాల కాలం. పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఇంత సూక్ష్మమైన మహత్యమును గూర్చి ఏ విశ్లేషణలో ఉన్నదో మీరు చెప్పండి?. "

(ఇజాలే అవ్‌హాం, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 258)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణకు ముందు పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ యొక్క కొన్ని సూక్తులు రద్దు చేయబడినవి, మరి కొన్ని సూక్తులు రద్దుచేయబడాలి అనే అభిప్రాయం ముసల్మానులలో ఉండేది. అలా రద్దు చేయబడాలనే సూక్తులు ముసల్మానుల దృష్టిలో 500 వరకు ఉండేవి. సాధ్యమైనంత వరకు ఉలమాలు వాటిని ఇతర సూక్తులతో జోడించి వాటి సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేశారు. వారు వారి ప్రయత్నంలో చాలా వరకు సఫలీకృతులైనారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ సమయం వరకు ఈ సమస్య పూర్తిగా పరిష్కరించబడలేదు. చివరికి ఉలమాలు 5 సూక్తులు రద్దు

| అహదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

చేయబడునవి అనే స్థాయికి చేరుకున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించారు.

ఈ క్రమంలోనే వారు ఇలా తెలిపారు:

" మేము ఈ ఆంశంపై ఎంతో పటిష్టమైన విశ్వాసాన్ని కల్గియున్నాము. పవిత్రఖుర్ఆన్ ఆకాశం నుండి అవతరించునట్టి చివరి దైవ గ్రంథం. దాని ఏ చుక్క, బింధువు, ఆదేశాలు, పదాలు, హద్దులు, ఆజ్ఞాలు ఏవియును హెచ్చించబడవు, ఏవియును తగ్గించబడవు. అదే విధముగా నేడు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలు తగ్గించబడు, జోడించబడు, ఆదేశాలను మార్చునట్టి, పరివర్తనం చెందును అని తెల్పు ఏ వాణి కూడ అది దైవం నుండి అవతరించిన కాదని నేను తెల్పుచున్నాను. ఒకవేళ ఎవరైనా అలా ఆలోచించినచో మన దృష్టిలో వారు విశ్వాసుల జమాఅత్ నుండి బహిష్కరించ బడువారు, అవిశ్వాసులు, ద్రోహులు అనబడుతారు. "

(ఇజాలే అవ్‌హాం, భాగం 1, పుట 170)

హజ్రత్ మియాం అబ్దుల్లాహ్ సన్నూరీ రజి గారి ఒక ఉల్లేఖనం గలదు. వారు ఇలా తెలిపారు:

"ఒకసారి నేను హజ్రత్ గారితో ఇలా విన్నవించుకున్నాను. హుజూర్ నేను ఖాదియాన్‌కు వచ్చినప్పుడు ఇతర ఆంశంలో అంతగా ప్రత్యేకత కనిపించకున్నా కూడ ఇక్కడికి వచ్చినప్పుడు మాత్రం అప్పుడప్పుడు కొన్ని సూక్తులకు క్రొత్త భావాలు వ్యక్తమవుతుండడాన్ని నేను గ్రహించాను. అంతేగాకా నా మనస్సులో భావాల ఒక మూటను కట్టి దానిపై విసిరి వేసినట్లుగా అనిపిస్తుంది. అప్పుడు హజ్రత్ గారు ఇలా సమాధానం ఇచ్చారు. పవిత్ర ఖుర్ఆన్ యొక్క అవగాహనతోనే నన్ను అవతరింపజేయడం జరిగింది. ఆ సేవయే నా బాధ్యతగా నిర్ణయించబడింది. కావున నాతో సాన్నిహిత్యంగా ఉండడం వలన ఇలాంటి ప్రయోజనాలే కల్గుతాయి. "

(సీరతుల్ మహ్దీ, భాగం 1, పుట 90)

ఇప్పుడు నేను హుజూర్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్రలో పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం అనే ఆంశంను గూర్చి నేను మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ మసీహ్ మౌవూద్: అలైహిస్సలాం తమ పావనమైన పద్యంలో ఇలా తెలిపారు:

దిల్‌మే యహి హై హర్‌దం తేరా సహీఫా చూము

ఖుర్ఆన్‌కే గిర్దుగూము కాబా మేరా యహి హై.

ఖుర్ఆన్ మజీద్ దైవ గ్రంథం కావడం వలన హుజూర్ అలైహిస్సలాంకు దాని పట్ల స్వచ్ఛమైన, స్వాభావికమైన అభిమానం ఉండేది. దాని అసాధారణమైన అర్థాలు మరియు బాహిర్గతమైన ఉపకారిగా ఉండడం వలన వారి(అ)కు చాలా ప్రేమ ఉండేది. పైన పేర్కొన్న ఆ పద్యం ద్వారా తెలియునదేమనగా, ఓ నా ఆకాశ నాయకుడా! నీ వైపు నుండి వచ్చినటు వంటి ఈ పవిత్రమైన పత్రాల వలన పదే పదే వాటిని ముద్దాడే మరియు వాటి చుట్టూ ప్రదక్షణలు చేయడానికి నా మనస్స తహతహలాడుతుంది. వారు (అ) పవిత్ర ఖుర్ఆన్ యొక్క అసాధారణమైన అర్థాలు మరియు బహిర్గతమైన ఉపకారణములను గూర్చి ఇలా తెలిపారు:

" నిశ్చయముగా తెలుసుకోండి ఏ విధముగానైతే కన్నులు లేకుండా మనం చూడలేమో, చెవులు లేకుండా వినలేమో, నాలుక లేకుండా మాట్లాడలేమో అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ లేకుండా ఆ ప్రియమైన ప్రియుడి ముఖమును కూడ చూడలేము. నేను యవ్వనంలో ఉండేవాడిని,

| అహదీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

ఇప్పుడు నేను వృద్ధుడిని అయినాను, ఈ పవిత్రమైన చెలిమ లేకుండా ఇంతటి స్పష్టమైన విజ్ఞానమును త్రాగినట్లుగా మరెవరిని చూడలేదు. (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 442).

హుజూర్ (అ) తమ పుస్తకం కిస్తియూ నూహ్‌లో పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో చదవాలని, దానిని చాలా అభిమానించాలని, దాని ఆదేశాలన్నింటిని మనస్పూర్తిగా ఆచరించాలని ఈ విధముగా తెలిపారు:

" ఎవడేని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొనువాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్‌ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహూ ఫిల్ ఖుర్‌ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృఢపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్‌ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. ఖుర్‌ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే. (కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 30, ప్రచురణ రబ్వా)

హుజూర్ అలైహిస్సలాం గారి పుస్తకాలు, వాఖ్యములను పఠించినచో తెలియునట్టి విషయమేమనగా, వారు కేవలం పవిత్ర ఖుర్‌ఆన్‌ను స్వయముగా పఠించడమే కాకుండా ఇతరులకు కూడ ఖుర్‌ఆన్ మజీద్‌ను పఠించాలని, శ్రద్ధతో వినాలని పదే పదే శ్రద్ధను కల్పించేవారు. ఒకసారి ఒక వ్యక్తి హుజూర్ పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఏ విధముగా పఠించాలి ? అని అడుగగా, అందుకు హుజూర్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు:

"పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో, అర్థం చేసుకొంటూ, ఆలోచించుకుంటూ చదవాలి. హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. రుబ్బ ఖారిఇన్ యల్ అనుహుల్ ఖుర్‌ఆన్ అనగా పవిత్ర ఖుర్‌ఆన్ అనేక మంది పారాయణులను శపిస్తుంది. ఒక వ్యక్తి పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తూ, దాని ఆదేశాలను పాటించనిచో అట్టి వ్యక్తిని పవిత్ర ఖుర్‌ఆన్ శపిస్తుంది. పారాయణం చేయునప్పుడు ఖుర్‌ఆన్ కరీంలో కరుణా స్వభావ సూక్తి వచ్చినప్పుడు అక్కడ అల్లాహ్ తాలాతో కరుణను వేడుకోవలెను. ఎక్కడైన ఏదేని జాతి వినాశంను గూర్చి ప్రస్తావించబడినచో అక్కడ దేవుని శిక్షల నుండి శరణు వేడుకోవలెను. అదే విధముగా అర్థం చేసుకుంటూ చదవవలెను. ఆపై దానికనుగుణముగా నడుచుకోవలెను. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 157)

మరల ఇలా తెలిపారు: "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఖుర్‌ఆన్ షరీఫ్ బాధతప్త స్థితిలో అవతరించినది. కావున మీరు కూడ బాధతప్త స్థితితోనే పారాయణం చేయండి."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 152)

హుజూర్ (అ) తమ జమాఅత్ సభ్యులను అధికముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయమని శ్రద్ధను కల్పిస్తూ ఇలా తెలిపారు:

" ఇప్పుడు ఇతర గ్రంథాలన్నింటిని వీడి రాత్రింభవళ్ళు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తూ ఉండుము. పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల శ్రద్ధ చూపకుండా ఇతర గ్రంథాలనే రాత్రింభవళ్ళు పారాయణం చేయువారి ద్రోహులు. మన జమాఅత్ వారు పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో చదవడం, మనస్పూర్తిగా ఆచరించడం వంటి చర్యలలో నిమగ్నం కావలెను. హదీస్‌లను ఆచరించడం వదిలి వేయండి. అహదీస్‌ల పట్ల చూపిస్తున్నంత శ్రద్ధ, ఆసక్తి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల చూపించకపోవడం చాలా దురదృష్ట కరం. నేటి కాలంలో పవిత్ర ఖుర్‌ఆన్ నే ఆయుధంగా మలుచుకున్నప్పుడే నీకు విజయం లభిస్తుంది. అట్టి తేజస్సు ముందు ఎలాంటి అంధాకారం నిలవలేదు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 386)

నేను పవిత్ర ఖుర్‌ఆన్‌ను స్పష్టముగా ఉచ్ఛరించుటకై హుజూర్ నా కోసం దుఆ చేయండి. నేను స్పష్టముగా ఉచ్ఛరించలేక పోవుచున్నాను, నా నాలుక తిరగడం లేదు, కావున నా నాలుక తిరుగునట్లుగా దుఆ చేయండి అని ఒక వ్యక్తి విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ ఇలా తెలిపారు:

" నీవు ఓర్పుతో పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంను కొనసాగించుము. అల్లాహ్ తాలాయే నీ ఉచ్ఛరణను సరి చేయును. పవిత్ర ఖుర్‌ఆన్ యొక్కనొక శుభము ఏమిటనగా దాని పారాయణం వలన మానవ మేధస్సు తెరుచుకుంటుంది. నాలుకు తిరుగుతుంది. వైద్యులు కూడ అలాంటి వారికి చికిత్సగా పారాయణంనే చూపించారు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 105)

హుజూర్ అలైహిస్సలాంను సమీపం నుండి చూసేవారు, హుజూర్ (అ) ను కలిసేవారు, హుజూర్ (అ) పవిత్ర ఖుర్‌ఆన్‌ను అమితముగా ప్రేమించేవారని, పారాయణం చేసేవారని సాక్ష్యమిస్తున్నారు. వాటిలో నుండి కొన్ని ఉదాహరణలను మీ ముందు ప్రవేశపెడుతాను. తద్వారా వారికి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ఎంతటి అభిమానం ఉన్నదో స్పష్టముగా అర్థమవుతుంది.

"మిర్జా దీన్ ముహమ్మద్ గారు గ్రా॥ లంగర్‌వాల్, జిల్లా గుర్దాస్‌పూర్ వ్రాతపూర్వకముగా ఈ విధముగా తెలిపారు: నేను నా బాల్యం నుండి హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంను చూస్తూ వచ్చాను. మొదటి సారిగా నేను వారిని మిర్జా గులాం ముర్తజా గారి జీవితంలో చూశాను. అప్పుడు నేను కూడ బాలుడినే, రాత్రి ఇషా నమాజ్ తరువాత వారు త్వరగా పడుకునేవారు. ఆ తరువాత రాత్రి 1 గంట ప్రాంతంలో తహజ్జుద్ కోసం మేల్కొనేవారు. తహజ్జుద్ చదివిన తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారు. ఉదయం వేళ అజాన్ వినబడగానే సున్నత్‌లు ఇంట్లోనే చేసుకునే

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

వారు. పరజ్ నమాజ్ కోసం మస్జిద్‌కు వెళ్ళి సామూహికముగా నమాజ్ సల్పేవారు. " (సీరతుల్ మహ్దీ, భాగం 3, పుట 513-514)

అదే విధముగా హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ రజి గారు ఈ విధముగా తెలిపారు: " తండ్రి గారు మూడు పుస్తకాలను పదే పదే చదివేవవానిరఅు. అనగా పవిత్ర ఖుర్ఆన్, మస్నవియే రోమి మరియు దలాయిలే ఖైరాత్ కొన్ని నోట్స్ కూడ వ్రాసేవారు. పవిత్ర ఖుర్ఆన్‌ను ఎక్కువగా పఠించేవారు. " (సీరతుల్ మహ్దీ, భాగం 1, పుట 199)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేయుటకు ముందు ఉద్యోగం చేయు క్రమంలో సియాల్కోట్‌లో ఉండేవారు. ఆ నాటి పరిస్థితులను గూర్చి తెల్పుచూ గౌ॥ మౌల్వీ మీర్ హసన్ సాహెబ్ సియాల్కోట్ గారు ఈ విధముగా తెలిపారు.

" హజ్రత్ మిర్జా గారు ముందు కశ్మీర్ యాం వీధిలో అది కూడ ఈ పేదవాడి ఇంటికి సమీపంలో ఉండేవారు. ఉమ్రా అనే పేరుగా ఒక కశ్మీరీయుడి ఇంట్లో అద్దెకు ఉండేవారు. ఉద్యోగం నుండి తిరిగి వచ్చిన తరువాత పవిత్ర ఖుర్ఆన్ పారాయణంను అధికముగా చేసేవారు. కూర్చొని, నిలబడి, నడుస్తూ పారాయణం చేసేవారు. ధారులు కారుతుండేంతగా ఏడ్చేవారు. ఎంతభక్తితో పారాయణం చేసేవారనగా వారికి ఉదాహరణగా మరొకరు ఉండేవారు కాదు. " (సీరతుల్ మహ్దీ భాగం 1, పుట 252)

అదే విధముగా హజ్రత్ మున్షి జఫర్ అహ్మద్ కపూర్తల గారు ఈ విధముగా తెల్పుచున్నారు: " మున్షి అబ్దుల్ వాహిద్ ఒక కాలంలో బటాలలో తహసీల్దార్‌గా పని చేసేవారు. మున్షి అబ్దుల్ వాహిద్ గారు బటాల నుండి ఎక్కువగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి తండ్రి గారైన హజ్రత్ మిర్జా గులాం ముర్తజా గారిని కలవడం కోసం వచ్చేవారు. వారు ఇలా తెలిపేవారు. ఆ కాలంలో హజ్రత్ గారి వయస్సు సుమారు 14 నుండి 15 సంవత్సరాల వయస్సు ఉండేది. ఆ వయస్సులో కూడ హజ్రత్ గారు రోజంతయు పవిత్ర ఖుర్ఆన్‌ను పారాయణం చేసేవారు. అనుబంధంను వ్రాసేవారు. వారిని గూర్చి మిర్జా గులాం ముర్తజా గారు పదే పదే ఇలా అనేవారు. నా ఈ కుమారుడు ఏమి పట్టించుకోవడం లేదు. రోజంతయు మస్జిద్‌లో ఉంటాడు. పవిత్ర ఖుర్ఆన్ పారాయణం చేస్తుంటాడు. మున్షి అబ్దుల్ వాహిద్ గారు ఖాదియాన్‌కు పదే పదే వస్తుండేవారు. వారు కూడ ఇలా తెలిపారు. హజ్రత్ సాహెబ్ గారు పదే పదే పవిత్ర ఖుర్ఆన్‌ను పారాయణం చేయడంను నేను కూడ చూసేవాడిని. "

(సీరతుల్ మహ్దీ, భాగడం 4, పుట 26, కథనము 1011)

మియాం ఫఖరొద్దీన్ ముల్తానీ గారు ఈ విధముగా తెలిపారు:

"1907లో బీబీ సాహెబా లాహోర్ వెళ్ళారు. వారు తిరిగి వస్తున్న విషయం తెలియగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారిని తీసుక రావడం కోసం బటాల వరకు వెళ్ళారు. ..... హజ్రత్ గారు పళ్ళకిలో కూర్చొని బటాలాకు బయలు దేరినారు. ఆ పళ్ళకిని 8 మంది వ్యక్తులు వంతుల వారిగా మోస్తుండేవారు. ఖాదియాన్ నుండి బయలు దేరడంతోనే హజ్రత్ గారు ఖుర్ఆన్ షరీఫ్‌ను తెరిచి, ఫాతిహ్ అధ్యాయంను పారాయణం చేయడం ప్రారంభించారు. నేను శ్రద్ధగా గమనించి చూశాను. హజ్రత్ గారు బటాలా వరకు ఫాతిహ్ అధ్యాయమునే పారాయణం చేయసాగారు. రెండవ పుటను త్రిప్పి చూడలేదు. మార్గ మధ్యలో కాలువ వద్ద హజ్రత్ గారు క్రిందికి దిగి కాలకృత్యాలు తీర్చుకొని మరల వజూ చేసుకొని పళ్ళకిలో కూర్చున్నారు. ఆ తరువాత కూడ అదే విధముగా ఫాతిహ్ అధ్యాయమును పఠిస్తూనే ఉండిపోయారు. " (సీరతుల్ మహ్దీ, భాగం 2, పుట 395)

హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజి గారు ఈ విధముగా తెలిపారు:

" నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కేవలం ఒకేసారి ఏడుస్తుండగా చూశాను. అందుకు గల కారణమేమనగా, ఒకసారి వారు కొంత మంది యువకులతో కలసి కాలినడకకు వెళ్ళారు. ఆ రోజులలో హాజీ హబీబుర్రహ్మాన్ , హాజీ పూరవాలోం గార్ల అల్లులు కూడ వచ్చారు. ఎవరో ఒకరు ఫలాన వ్యక్తి ఖుర్ఆన్‌ను చాలా శ్రద్ధతో పారాయణం చేస్తాడు అని చెప్పారు. హజ్రత్ సాహెబ్ దారిలోనే ఒక ప్రక్కకు కూర్చొని కొంత ఖుర్ఆన్ భాగంను చదివి వినిపించమని కోరారు. అందుకు ఆ వ్యక్తి ఖుర్ఆన్‌ను చదివి వినిపించాడు. ఆ సమయంలో హుజూర్ గారి కన్నులలో నుండి నీళ్ళు కారడంను నేను చూశాను. "

(సీరతుల్ మహ్దీ, భాగం 2, పుట 393)

ఈ కొన్ని వాక్యాలను నేను ఉదాహరణగా మీ ముందు ప్రస్తావించాను. వీటి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పవిత్ర ఖుర్ఆన్ పట్ల ఎంతటి ప్రేమాభిమానాలు ఉన్నాయో అర్థమవుతుంది. హుజూర్ అలైహిస్సలాం గారు కేవలం పవిత్ర ఖుర్ఆన్‌ను ప్రేమించడమే గాకుండా రాత్రింభవళ్ళు పారాయణం చేసేవారు. అదే విధముగా అన్యులకు కూడ ప్రత్యేకించి అనుచరులకు కూడ పవిత్ర ఖుర్ఆన్‌ను ప్రేమించాలని, పదే పదే పారాయణం చేయాలని, అట్టి ఆదేశాలను ఆచరించుటకు ప్రయత్నించాలని చూసించేవారు.

మరల వారు పవిత్ర ఖుర్ఆన్ వైభవాన్ని గూర్చి మరియు ఆ గ్రంథపు ప్రత్యేకతలను గూర్చి తెల్పుచూ మరొక చోట ఈ విధముగా తెలిపారు:

"నేను యువకుడినిగా ఉండేవాడిని, కాని నేడు వృదాప్యంనకు చేరుకున్నాను. నేను ప్రాపంచిక పనులలో ఎన్నడు నిమగ్నం కాలేదని, కేవలం ధార్మిక కార్యక్రమాలలోనే ఎక్కువ ఆసక్తిని చూపించేవాడినని ప్రజలు కూడ సాక్ష్యాన్నిచ్చెదరు. ఖుర్ఆన్ అనమబడే ఆ గ్రంథమును ఎంతో పవిత్రమైనదిగా, ఆధ్యాత్మిక విజ్ఞతలు గల గ్రంథముగా పొందాను. ఆ గ్రంథము ఏ మానవున్ని కూడ దేవున్నిగా నిలబెట్టదు. ఆత్మలను, శరీరాలను వాటి సృష్టిని అతని పరిధి నుండి వేరు చేసిఅతనిని నిందించదు, అవమానించదు. ధర్మమును స్వీకరించడం వలన కలిగే శుభములను ఈ గ్రంథం మానవుని మనస్సును ప్రభావితం చేస్తుంది. దేవుని అనుగ్రహానికి యజమానిని చేస్తుంది. కావున మేము తేజస్సును పొందిన తరువాత మరల ఎందుకుఅంధాకారంలోకి రావాలి?. చూపును పొందిన తరువాత మరల ఎందుకు అంధులుగా మారాలి?"

(సనాతన ధర్మం, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 474)

ఇక పవిత్ర ఖుర్ఆన్‌ను గౌరవించు, మర్యాదగా చూడు విషయానికి వచ్చినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఉదాహరణ మరొకరు దొరకరు. హుజూర్ (అ) ఖుర్ఆన్‌మజీద్‌ను ఎంతగా గౌరవించేవారనగా, ఒక క్షణం కోసం కూడ ఖుర్ఆన్ మజీద్‌ను తక్కువ చేసి చూడడాన్ని భరించేవారు కాదు. ఈ విషయంను గూర్చి ఒక కథనము గలదు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఇలా తెలిపారు:

" హజ్రత్ తల్లిగారు నాకు ఒక విషయాన్ని ఈ విధముగా తెలిపారు. ఒకసారి మీ సోదరుడు క్రీ॥ శే॥ ముబారక్ అహ్మద్ గారు బాల్యంలో అజ్ఞానంతో ఏదో రకముగా ఖుర్ఆన్‌ను తక్కువచేసినట్లుగా వ్యవహరించాడు. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఎంతగా కోపగించు కున్నారనగా, హుజూర్ గారి ముఖము ఎర్రగా మారిపోయింది. ఆ కోపంలోనే హుజూర్ (అ) గారు ముబారక్ అహ్మద్ భుజంపై గట్టిగా కొట్టారు. ఫలితముగా వారి సున్నితమైన శరీరంపై హుజూర్ (అ) గారి వ్రేళ్ళ అచ్చులు పడ్డాయి. ఆపై వారు ఆ కోపంతోనే ఇలా అన్నారు. ఇతన్ని నా కళ్ళ ముందు నుండి ఇప్పుడే తీసుకవెళ్ళండి. (హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా తెలిపారు) ముబారక్ అహ్మద్ మా అందరిలో చిన్నవాడు. కాని హజ్రత్ గారి జీవిత కాలంలోనే వారు మృతి చెందారు. హజ్రత్ గారికి వారి పట్ల చాలా ప్రేమాభిమానాలు ఉండేవి. అందుకే వారి మృతిపై హజ్రత్ గారు ఈ పద్యాన్ని వ్రాసారు. ఆపై పద్యాన్ని వారి సమాధి పలకపై కూడ చెక్కించారు.

ముబారక్ అహ్మద్ నాలో సగభాగం, అందమైన రూపురేఖలు అందమైన సద్గుణాలు.

అతడు మా నుండి నేడు దూరమైనాడు. మా మనస్సులను బాధించాడు.

ముబారక్ అహ్మద్ చాలా మంచి స్వభావం గల బాలుడు. వారు మృతి చెందునాటికి వారి వయస్సు కేవలం 8సంవత్సరాలు మాత్రమే. కాని వారు పవిత్ర ఖుర్ఆన్‌ను పట్ల అశ్రద్ధగా వ్యవహరించడం వలన వారిని కొట్టడం తప్పనిసరి అని భావించారు.

(సీరతుల్ మహ్దీ, భాగం 2, పుట 301-302)

ఈ కొన్ని ఘటనల ద్వారా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు పవిత్ర ఖుర్ఆన్ పట్ల ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు, ఖుర్ఆన్ పారాయణం పట్ల వారి ఉన్నటు వంటి ప్రత్యేక శ్రద్ధ, ఖుర్ఆన్ ను గౌరవించడం, ఆ గ్రంథంపట్ల పౌరుషాన్ని ప్రజల మనస్సులో నింపడం వంటివాటిని మనం అర్థం చేసుకోవచ్చును. వారు అలైహిస్సలాం తమ జమాఅత్ సభ్యులను ఉద్దేశించి ఇలా తెలిపారు:

"ఖుర్ఆన్‌ను వియోగుల వలే వదిలి వేయకుము. అందులోనే మీ జీవితము గలదు. ఖుర్ఆన్‌ను ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితముపై ఖుర్ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశము నందు అగ్రగణ్యులుగా నిలుచుదురు. సర్వ మానవుల మార్గదర్శనము కొరకు భూమండలంపై ఖుర్ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవుల ఆదర్శనమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా మరో ప్రవక్తగాని, మధ్యవర్తి గాని లేరు. కావున మీరు ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. వారిపై ఇతరులెవరికి ఏ విధమైన ప్రాముఖ్యత నివ్వకుము. ఫలితముగా ఆకాశము నందు మీరు విముక్తి పరులుగా పరిగణించబడుదరు."

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 13)

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఈ ఉపదేశాలను ఆధారం చేసుకొని హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

" మనలో ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. వారు ఎంత వరకు ఖుర్ఆన్‌ను అభిమానిస్తున్నారు. ఎంత వరకు వారు ఖుర్ఆన్ ఆదేశాలను పాటిస్తున్నారు. ఏ స్థాయి మేరకు వారు ఆచరించుటకు ప్రయత్నిస్తున్నారు. అభిమానంను వ్యక్తపర్చడానికి అనేక విధానాలు గలవు. అన్నిటి కంటే ముఖ్యమైన విషయం ప్రతి అహ్మదీయుడు తనపై విధిగావించుకోవలసి ఆంశం క్రమం తప్పకుండా రెండు నుండి మూడు రుకూలైన ప్రతి రోజు పారాయణం చేయాలి. ఆ తరువాత అనువాదంను చదువే కార్యక్రమంను చేపట్టాలి. ప్రతి రోజు తిలావత్‌తో పాటు అనువాదంను చదివినచో నెమ్మది నెమ్మదిగా ఈ అందమైన బోధనలు మనకు తెలియకుండానే మన మేధస్సులో ఇమిడి పోతుంటాయి. "(షరాఅయతే బైఅత్, మరియు అహ్మదీయుల బాధ్యత పుట 12-13)

అల్లాహ్ తాలా మనందరికి పవిత్ర ఖుర్ఆన్‌ను అమితముగా ప్రేమించు భాగ్యమును కల్పించుగాకా!, రాత్రింభవళ్ళు పారాయణం చేయు భాగ్యమును కల్పించుగాకా!, ఖుర్ఆన్ ఆదేశాలను ఆచరించుటకు శక్తిని ప్రసాదించుగాకా! ఆమీన్.

సమాప్తం

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గే ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు.

"అద్భుతాలకు, మహిమలకు మూలము ఒక్కటే, ఆ మూలమే అల్లాహ్. అతడే మన పరంపర యొక్క నిబంధన. అతనిని విశ్వసించుము. తమ వ్యక్తిత్వంపై, తమ విశ్రాంతులపై, తమ సత్సంబంధాలపై అతనికే ప్రాధాన్యత నిమ్ము. ఆచరణా త్మకముగా, సాహసోపేతంగా అతని మార్గములో స్వచ్ఛతను, విధేయతను ప్రదర్శించుము. ప్రపంచీకులు తమ సాధనాలపై, సత్సంబంధీకులపై అతనికి ప్రాధాన్యతనివ్వరు. కావున మీరతనికి ప్రాధాన్యత నివ్వుము. ఫలితముగా ఆకాశమునందు మీరతని వర్గీయులుగా లిఖించబడుదురు. అనుగ్రహ సంకేతములను ప్రదర్శించడం అనాదిగా కొనసాగుచున్న దైవ సాంప్రదాయం. ఈ సాంప్రదాయంలో మీరు భాగస్వాములు కావచ్చును, అందుకు మీకు అతనికి మధ్య ఎలాంటి దూరం ఉండకూడదు. ఆపై మీ అభీష్టమే అతని అభీష్టముగా, మీ ఆకాంక్షలే అతని ఆకాంక్షలుగా మారవలెను. మీరు అన్ని వేళలలో, అన్ని స్థితులలో అది జయంలోనైనను, అపజయంలోనైనను అతని ఆస్థానములోనే శిరస్సు వంచవలెను. ఫలితముగా కోరినట్లు చేయబడును. ఒకవేళ మీరిట్లు నడుచుకున్నచో చాలా కాలంగా తన ముఖమును దాచుకున్న ఆ అల్లాహ్ మీలో దర్శనమిచ్చును. కావున ఇందుకు అనుగుణముగా నడుచుకుంటూ అతని అభీష్టమును కోరువారు, దైవనియోగము పట్ల కోపగించుకోనివారు మీలో ఎవరైన వున్నారా?. కనుక మీరు ఆపదలను చూసి ఇంకా ముందడుగు వేయుము. అదే మీ ప్రగతికి వారధి అగును. అల్లాహ్ ఏకేశ్వరోపాసనమును భూమండలంపై వ్యాపింపజేయుటకు తమ శక్తిసామర్థ్యములంటినితో ప్రయత్నించుము. అతని దాసులను కనికరించుము. వారిని మాటలతో గాని, చేతులతో గాని, మరే విధముగా నైన ఇబ్బందులకు గురి చేయకుము. ప్రాణులకు మేలు కల్గించుటకు ప్రయత్నించుము. మీ ఆధినములో ఉన్నవారిపై గాని, ఇతరులపై గాని గర్వమును ప్రదర్శించకుము. ఇతరులు దూషించినను మీరు ఎవరిని దూషించకుము. సామాన్యుడిగా, సహనశీలుడిగా, సత్సంకల్పముతో మానవజాతిపట్ల సానుభూతుడిగా నిలవుము. తద్వారా స్వీకరించబడుదురు. సానుభూతిని చూపువారు ఎందరో గలరు, కాని వారు అంతర్గతముగా తోడేలు లాంటివారు. బాహ్యముగా సాధవులుగా కనబడువారు అనేకులు గలరు, కాని వారు అంతర్గతముగా సర్పాల లాంటివారు. కనుక అంతర్గత, బహిర్గతల స్థితులు ఒకటి కానంత వరకు మీరు అతని సన్నిధిలో స్వీకరించబడరు. ఉన్నతులై అల్పులను కనికరించుము కాని, వారిని కించపరుచకుము. విద్వాంసులై అజ్ఞానులకు ఉపదేశించుము. కాని, ఆడంబరముతో పరిహసించకుము. ధనవంతులై పేదలకు సహకరించుము కాని, నిన్ను నీవు పొగడుకుంటూ గర్వించకుము. వినాశక మార్గాలకు భయపడుము. దైవభీతిని కల్గియుండుము మరియు ధార్మికతను అవలంబించుము. ప్రాణులను పూజించకుము. తమ ప్రభువు వైపు పూర్తిగా మరులుము. ప్రపంచము పట్ల అయిష్టమును వ్యక్తపర్చుము. అతనికే అంకితమైపోవుము. అతని కొరకే జీవించుము. అతడు పవిత్రుడైనందున అపరిశుభ్రతలన్నింటిని, పాపములన్నింటిని అతని కొరకే విడనాడుము. నీవు రాత్రియంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి ఉదయం సాక్ష్యమివ్వ వలెను. నీవు పగలంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి రాత్రి సాక్ష్యమివ్వ వలెను. ప్రపంచీకుల శాపనార్థములకు భయపడకుము. అవి చూస్తుండగానే పొగ మాదిరిగా మాయమగును. అవి పగలును రాత్రిగా మార్చలేవు. కావున మీరు అల్లాహ్ శాపమునకు భయపడుము. అది ఆకాశము నుండి పడును. అది ఎవరిపైపడునో వారి ఇహపరలోకములను నాశనం చేయును. మీరు కపటమును అవలంభించి తమను తాము కాపాడుకోలేరు. ఎందుకనగా మీ ఆరాధ్యదైవమైన ఆ భగవంతుడి దృష్టి మానవుని పాతాళమును కూడ చూచును. మీరు అతనిని మోసగించగలరా?. కనుక మీరు సాధువులుగా, పవిత్రులుగా, పరిశుద్ధులుగా, సత్యవాదులుగా మారుము." (కిస్తియే నూహ్)

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాలు, జమాఅత్ వివిధ పత్రికల పఠనపు ప్రాముఖ్యత**

(గత సంచిక తరువాత)

మరల ఇట్లనిరి. "నేను నిజంగా చెప్తున్నాను మసీహ్ హస్తమున జీవించిన వారు మృతి చెందారు. కాని నాక్కిబడిన అమృతమును నా హస్తమున త్రాగిన వారు ఎన్నటికి మరణించరు. నేను పలుకుతున్న అమృత ప్రవచనములు, నా నోటితో వెలువడుతున్న వివేకము వలె మరెవరైనా చెప్పగలిగినచో నేను అల్లాహ్ తఆలా తరపున కాదని భావించండి."

(ఇజాలా ఔహామ్-సంపుటి 3 పుట 104)

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ మహా గొప్ప రచన అయిన బరాహీనె అహ్మదియ్యాహ్ గురించి తమ ఒక దివ్య స్వప్నమును ఇట్లు తెలిపిరి.

"ఈ విధేయుడు... సర్వోన్నత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను స్వప్నములో చూసెను. అప్పుడు ఈ విధేయుని చేతిలో ఒక ధార్మిక పుస్తకముండెను.... మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ పుస్తకమును చూచి ఈ పుస్తకము పేరు ఏమిటని అడిగిరి. నేను దీని పేరు ఖుత్బీ అని పెట్టానని నేను వేడుకున్నాను....ఆ పుస్తకముకు వారి సల్లం హస్తము తాకగానే అది ఒక మనోహరమైన అందమైన ఫలముగా మారిపోయెను....మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దానిని పంచి పెట్టుటకు దానిని ముక్కలు ముక్కలు చేయదలచిరి. అప్పుడు దాని నుండి తేనె వెలువడినది. తద్వారా వారి హస్తము మోచెయ్యి వరకు తేనెలో మునిగి పోయెను....అలాగే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నుదుట వరుసగా ప్రకాశించసాగెను. ఇందులో ఇస్లాం తాజాదనము, అభివృద్ధి వైపు సంజ్ఞ గలదు ....వల్హందులిల్లాహ్ అలా జాలిక్"

(బరాహీనె అహ్మదియ్యాహ్ మూడవ భాగము పుట 248-250)

1896వ సం॥లో సర్వ ధర్మ సమ్మేళనము లాహోర్‌లో 10 మతములు, అభిప్రాయాల 16 మంది ప్రతినిధులు తమ తమ విశ్వాసముల గురించి ప్రసంగించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) భవిష్యవాణి ప్రకారము వారి వ్యాసము ''ఇస్లాం తత్వజ్ఞానం'' నామముతో ప్రచురించబడినది. అన్నిటికంటే సఫలమైనది. కనుక కలకత్తా పత్రిక "జనరల్ వ గోహర్ ఆసఫీ" ఇట్లు వ్రాసెను. "ఈ సభలో హజ్రత్ మిర్జా గారి వ్యాసము లేనిచో ఇస్లాం మీద ఇతర మతస్తుల సమక్షములో అవమాన, పశ్చత్తాప మచ్చ పడేది. కాని దేవుని గొప్ప హస్తము పవిత్ర ఇస్లాంను క్రింద పడకుండా రక్షించెను. అంతేకాక ఈ వ్యాసము వలన ఎటువంటి స్పష్టమైన విజయము ప్రసాదించెననగా స్వపక్షము వారితో పాటు వ్యతిరేకులు కూడ సత్యస్వభావ ఉత్సాహముతో ఈ వ్యాసము ఉత్తమమైనదని ప్రకటించిరి.

గౌ॥ శ్రోతలారా! నేటి ఈ నాగరిక, అభివృద్ధి చెందిన కాలములో మానవుడు క్రొత్త క్రొత్త ఆశ్చర్యకర పరిశోధనల ద్వారా ఒక వైపు శిఖరాన్నంటుతున్న ప్రగతి సాధిస్తుండగా మరో వైపు నాస్తికపు వాతావరణములో ప్రాపంచిక విషపూరిత గాలులలో అవమాన పాతాళములో పడిపోతున్నాడు. లెక్కలేనన్ని ప్రాపంచిక సౌకర్యములు అందుబాటులోకి వచ్చినను మానవుని సామాజిక సంసార జీవితము అందోళన, ఒత్తిడితో కూరుకుపోతుంది. సద్గుణముల ప్రమాణాలు వేగంగా దిగజారిపోతున్నాయి. ఆధునిక విద్యల మాటున మానవుడు నాస్తికము, అవిశ్వాస లోతైన గుండంలో పారవేయబడుతున్నాడు. ఇంటర్నెట్ ద్వారా షైతానీయ పాపములు అధికమగుతున్నవి. ఇటువంటి పరిస్థితులలో నేడు మనము మన ఆత్మలను సంస్కరించదలచుకున్నచో తమ కుటుంబములను దజ్జాల్, షైతాన్ అపవిత్ర దాడుల నుండి రక్షించు కోదలచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ నాలుగు గోడల మధ్య ఆశ్రయము పొందవలెను.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. "ఈ కాలములో సురక్షితమైన కోటను నేనే. నాలో ప్రవేశించినవాడు దొంగలు, దోపిడీదారులు, క్రూర జంతువుల నుండి తమను తాము రక్షించుకొనును. కాని నా గోడల నుండి దూరముండదలచిన వ్యక్తిని నలు వైపుల నుండి మృత్యువు వెంటాడును. అతని శవము కూడ సురక్షితంగా వుండదు." (ఫతహ్ ఇస్లాం-రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 34) ఇంకా కష్తీ నూహ్‌లో ఇట్లనిరి. "నా బోధనను పూర్తిగా ఆచరించినవాడు నా ఈ గృహములో ప్రవేశిస్తాడు. ఆ గృహము గురించి అల్లాహ్ తఆలా తన సువార్తవాణిలో ఇట్లు వాగ్దానము చేసెను. **ఇన్నీ ఉహాఫిజు కుల్ల మన్ ఫిద్దారి** అనగా ఎవరైతే నీ ఈ నాలుగు గోడలలోకి ప్రవేశించునో అతనిని నేను రక్షించెదను. నా ఈ మట్టి గోడలలో నివాసముంటున్న వారు మాత్రమే నా ఇంట్లో వున్నవారని ఇచట భావించకూడదు. ఎందుకనగా నన్ను పూర్తిగా అనుసరించిన వారు నా ఆధ్మత్మిక గృహములో వున్నట్లగును." (కష్తీనూహ్-రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 10) వారిట్లనిరి. "కష్తీ నూహ్‌ను పదే పదే చదవండి. దాని ప్రకారము తమను తాము మార్చుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 233) ఇంకా ఇట్లనిరి. "కష్తీ నూహ్‌లో నేను నా బోధనను వ్రాశాను. దానిని ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన అవసరమున్నది. ప్రతి నగరములో సభ ఏర్పాటు చేసి దానిని వినిపించవలెను." (మల్ఫూజాత్ సంపుటి 3 పుట 408)

వినయముతో నా వద్దకు రండి, ఇందులోనే మేలు గలదు.
ప్రతి వైపు క్రూరులున్నారు. నేను మాత్రమే రక్షణ కోటగా వున్నాను.

గౌ॥ సభికులారా! కలము చక్రవర్తి కలము ద్వారా వెలువడిన రచనలు మన కొరకు తరగని, ఆకాశ నిధిగా వున్నాయి. అవి బూటకపు మతములు, ఆధునిక విద్యల దాడులను ఎదుర్కొనుటకు నిదర్శనముల, సాక్ష్యముల బలమైన ఆయుధమును అందించును. ఈ పుస్తకములు విద్యల, విజ్ఞానముల లోతైన సముద్రములు. ఈ రచనలు వాస్తవాలు, జ్ఞానములు, రహస్యములు, విషయముల అంతులేని సముద్రములు. ప్రాపంచిక మలిన వాతావరణము, అవిశ్వాస గాలులకు ఇవి దివ్య ఔషధము. ఇస్లాం వ్యతిరేకులను నలు వైపుల ఎదుర్కొనుటకు శక్తివంతమైన ఆయుధములు. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి.

"హఖీఖతుల్ వహీని మన సహచరులు మొదటి నుండి చివరి వరకు శ్రద్ధగా చదవవలెను. అంతేకాక దానిని నోటికిగుర్తు చేసుకోవలెను. ఏ మౌల్వీ వారి ఎదుట నిలబడలేడు. ఎందుకనగా వాటిలో అవసరమైన విషయములన్నియు ప్రస్తావించబడినవి. విమర్శలకు సమాధానములు ఇవ్వబడినవి." (మల్ఫూజాత్ సంపుటి 5 పుట 235)

గౌ॥ సభికులారా! హాఫిజ్ రౌషన్ అలీ (రజి) గారితో ఎవరో ఇట్లడిగిరి. మీరు హుజూర్ (రజి) గారి ఫలానా అరబి పుస్తకము చదివినారా. వారిట్లనిరి. ఆ పుస్తకము తీసుకొనిరండి. ఆ పుస్తకము తీసుకొని రాగా వారు దాని 30, 32 పుటలు నోటికి వినిపించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రయాణములో వుండగా వారితో ఇట్లనిరి. ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఫలానా పుస్తకము వున్నచో బాగుండును. హాఫిజ్ గారు ఇట్లు వేడుకొనిరి. హుజూర్! అది నాకు నోటికి గుర్తున్నది.

గౌ॥ సభికులారా! అహ్మద్ (అ) అనుచరులైన వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనేక పుస్తకములను కంఠస్తం చేసి వుండిరి. ఎటువంటి వ్యతిరేకుడైనను అహ్మద్ (అ) అనుచరుల ముందు నిలబడలేక పోయేవాడు. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా నాకు పదే పదే ఇట్లు తెలిపెను. అతడు నాకు చాలా గౌరవము ప్రసాదించును. నా ప్రేమను హృదయాలలో ఏర్పాటు చేయును. నా సంస్థను ప్రపంచమంతటా వ్యాపింపజేయును. అన్ని వర్గములపై నా వర్గమునకు విజయము నొసంగును. నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంతగా ప్రతిభ పొందుదురనగా తమ సత్య కాంతి, తమ నిదర్శనములు, సంకేతములతో అందరి నోరు మూయించెదరు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ పెరుగును, వ్యాపించును తుదకు మొత్తం ప్రపంచమును ఆవహించును." (తజల్లియాతె ఇలాహియ్యాహ్-)

**EDITOR**
EDITOR: SYED RASOOL NIYAZ
SUB-EDITOR: MUHAMMAD AKBAR
Mobile: +9199486 92101
Website : akhbarbadrqadian.in
: www.alislam.org/badr
E-mail :
badrqadian@rediffmail.com

Registered with registrar of the newspapers for India at No. PUNTEL/2016/68817

వార పత్రిక బదర్ ఖాదియాన్

# Weekly BADAR Qadian

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA

Vol. 7 Thursday 10-17 - March - 2022 Issue. 10-11

**MANAGER**
SHAIKH MUJAHID AHMAD
Mobile : +91 99153 79255
e -mail:managerbadrqnd@gmail.com
SUBSCRIPTION
ANNUAL: Rs.575/-

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మవూద్
అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశం:


**నా దేవుడు ఒక్క రోజు కూడ నా నుండి వేరు కాలేదు.**
**అతడు తన భవిష్యవాణుల ప్రకారం ఒక ప్రపంచాన్నే నా వైపు మరల్చినాడు.**
**నేను పేద మరియు దీన స్థితిలో ఉండగా అతడు నాకు లక్షల కొద్ది రూపాయలను అనుగ్రహించాడు.**
**ఈ రూపాయలను అనుగ్రహించడానికి చాలా కాలం ముందే నాకు ఈ విషయాన్ని తెలియజేశాడు.**
**ప్రతి వాగ్వివాదములో నాకు విజయాన్ని ప్రసాదించాడు.**
**కొన్ని వందల నా దుఆలను ఆమోదించాడు. నేను లెక్కించలేనంతగా నన్ను అనుగ్రహించాడు.**

## సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు

“నేను మీకు సత్యాన్ని తెల్పుచున్నాను. దైవవాణుల పరంపర ప్రారంభమైన సమయంలో నేను యుక్తవయస్సులో ఉన్నాను. ఇప్పుడు నేను వృద్ధాప్యానికి చేరుకున్నాను. సుమారు 70 సంవత్సరాల వయస్సుకు చేరుకున్నాను. ఈ మధ్యలో సుమారుగా 35 సంవత్సరాల కాలం గడిచిపోయింది. కాని నా దేవుడు ఒక్క రోజు కూడ నా నుండి వేరు కాలేదు. అతడు తన భవిష్యవాణుల ప్రకారం ఒక ప్రపంచాన్నే నా వైపు మరల్చినాడు. నేను పేద మరియు దీన స్థితిలో ఉండగా అతడు నాకు లక్షలకొద్ది రూపాయలను అనుగ్రహించాడు. ఈ రూపాయలను అనుగ్రహించడానికి చాలా కాలం ముందే నాకు ఈ విషయాన్ని తెలియజేశాడు. ప్రతి వాగ్వివాదములో నాకు విజయాన్ని ప్రసాదించాడు. కొన్ని వందల నా దుఆలను ఆమోదించాడు. నేను లెక్కించలేనంతగా నన్ను అనుగ్రహించాడు. ఒకవ్యక్తి అతనిపై అబద్దాలు ఆడుచున్నాడని అతనికి తెలిసినా కూడ ఆ అల్లాహ్ ఆ వ్యక్తికి ఇంతగా అనుగ్రహించడం, అతనికి ఉపకారం చేయడం అనేది సాధ్యమవుతుందా?. ఒకవైపు చూసినచో నేను 30 నుండి 32 సంవత్సరాలుగా దేవునిపై అబద్ధాలు ఆడుచున్నానని, ప్రతి రోజు రాత్రి నాకు నేనుగా ఒక వాక్యమును తయారు చేసుకొని ఉదయం వేళ అది దైవ వాక్యముగా ప్రకటిస్తున్నాని నా వ్యతిరేకులు భావిస్తున్నారు. మరోవైపు అట్టి నా వ్యవహారమునకు ప్రతిఫలముగా తమను తాము విశ్వాసులుగా భావించుకునే వారిపై అల్లాహ్ తాలా నాకు విజయాన్ని ప్రసాదిస్తున్నాడు, వారితో వాగ్వివాదము చేసినప్పుడు నాకు ఎదురు నిలిచిన వారిని నాశనం చేస్తున్నాడు. లేదా అవమానకరమైన జీవితాన్ని ప్రసాదిస్తున్నాడు. తన భవిష్యవాణుల ప్రకారం ఒక ప్రపంచాన్ని నా వైపు మరల్చుతున్నాడు. వేలాది నిదర్శనాలను ప్రదర్శిస్తున్నాడు. ఇంతగా అన్ని మైదానాలలో, అన్ని కోణాలలో, ప్రతీ కష్టంలో నాకు సహాకరిస్తూనే ఉన్నాడు. నిజానికి అతని దృష్టిలో ఒకరు సత్యవంతుడు కానిచో అతడు అతనికి అంతగా ఎన్నడు సహాయం చేయడు. అతని కొరకు ఇలాంటి నిదర్శనాలను ప్రదర్శించడు.”

(అనుబంధము, హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 461)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Hafiz Syed Rasool Niyaz



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాతు వస్సలాం 1835-1908